ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం కడప జిల్లా నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-కడప రూరల్ : మంగళ వారం నాడు జరిగిన కడప జిల్లా 16వ మహాసభలలో జిల్లా నూతన కమిటీ ఎన్నిక జరిగినట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.సుబ్రహ్మణ్యం తెలిపారు. గురువారం కడప నగరంలోని హెచ్‌ఎమ్‌ఎస్ భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. కడప జిల్లాలో వ్యవసాయ కూలీలు చేసిన కష్టానికి సరైన కూలీ పడటం లేదని ఉపాధి హామీ చట్టం వచ్చినప్పటికీ వ్యవసాయ కూలీల సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం కావడం లేదని అందు కే జిల్లా వ్యాప్తంగా చెప్పాలి, జిల్లాలో దళితులకు పేదలకు తగ్గాల్సిన భూములు అధికార పార్టీ నాయ కులు అప్పనంగా కాజేస్తున్నారని ఈ జిల్లా మహాసభలో ఈ సమస్యలన్నీ టిపై చర్చించి 12 తీర్మానాలు చేయడం జరిగిందని రాబోవు మూడు సంవత్సరాల కాలంలో వ్యవసాయ కూలీల సమస్యలపై పోరాట నిర్వహిస్తామని తెలిపారు జిల్లా మహాసభలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో పాటు 19 మంది కార్యవర్గ సభ్యులు 43 మంది కౌన్సిల సభ్యులతో కమిటీ ఎన్నిక జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా వద్దమాను వీరశేఖర్ బద్వేలు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్ర హ్మణ్యం కడప, జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ: పగడ పూల మల్లికార్జు న, జిల్లా ఉపాధ్యక్షులుగా ఎస్ సుబ్రహ్మణ్యం (పోరుమామిళ్ల), భాష (వేం పల్లి), మనోహర్ రెడ్డి (కడప రూరల్), సహాయ కార్యదర్శులుగా షావలి (మైదుకూరు), బ్రహ్మం (కమలాపురం) ఎన్నిక జరిగినట్లు తెలిపారు.

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర -కమలాపురం : స్థానిక రైల్వే గేట్ సమీపంలోని తెలుగు దేశం నాయకులు ఆధ్వర్యంలో తొమ్మి దవ రోజు కొనసాగు తున్న రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు ఈ రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపేందుకు కడప పార్లమెంట్ అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి లుమాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలు వైఎస్ఆర్ పార్టీ సమావేశాలుగా ఉన్నాయని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ పార్టీ 150 పైగా అసెంబ్లీ స్థానాలను గెలుస్తుంది. అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకడిగిన ముత్యంలా బయటికి వస్తా రని, తప్పకుండా న్యాయస్థానాల్లో ధర్మమే గెలుస్తుంది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దళితులంటే చిన్న చూపు చూస్తారు అన్నారు. ఎస్సీ లకు టీడీపీ ప్రభుత్వం అనేక పథకాలు అందిం చిన ఘనత దక్కిందన్నారు. అక్రమంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు చేయడం వల్ల ప్రజల్లో టిడిపికి సానుభూతి పెరిగిందని సి ఓటర్ సర్వే కూడా తెలిపిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని ఎస్సీ సామాజిక వర్గ నేతలు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

జగనన్న గృహ నిర్మాణదారులకు ఇసుక ఉచితం

విశాలాంధ్ర -సుండుపల్లి: మండల వ్యాప్తంగా జగనన్న గృహ నిర్మాణదారులకు, ప్రతి ఇంటికి 20 టన్ను ల ఇసుక ఉచితం గా అంద జేస్తామని తహసి ల్దార్ మహేశ్వర్ రెడ్డి తెలిపారు.గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు తెలియజేశారు. స్థానికంగా ఎవరు బహుదా నది నుండి ఇసుక తరలించకూడదని ట్రాక్టర్ యజమాను లకు తెలియజేశారు. బాలరాచ పల్లె రీచ్ నుండి మూడు రోజుల తర్వాత జెపి కన్స్ట్రక్షన్ వారు పంపిణీ చేస్తారని తెలిపారు. ఎంపీడీవో రామచంద్ర ఎస్ఐ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలి

విశాలాంధ్ర-పీలేరు: సిపిఎస్ విధానాన్ని రద్దు పరచి పాత పెన్షన్ విధా నాన్ని అమలు పరచాలని సిపిఎస్ ఉద్యోగులు పేర్కొన్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యారంగానికి పెద్దపీట వేస్తూ ముందంజలో తీసుకెళ్తున్న తరుణంలో ఉద్యోగుల సమస్యల పట్ల వారి ప్రయోజనాలు చేకూర్చే విధంగా పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని వారు తెలియజేశారు. ఉద్యోగులకు పదవీ విరమణ అయిన తర్వాత ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ తోనే కుటుంబం ఆధారపడి జీవిస్తుందని ఉద్యోగి హక్కు పెన్షన్ హక్కు అని ఉద్ఘాటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సిపిఎస్ ఉద్యోగుల పట్ల సానుకూలంగా స్పందించి సిపిఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు పరచి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని సిపిఎస్ ఉద్యోగులు సీఎం జగన్మోహన్ రెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణకు తెలియజేశారు.

సమస్యల పరిష్కారం కోసం నిరాహార దీక్ష

విశాలాంధ్ర-కొండాపురం: కొండా పురం మండల సమ స్యలు మరియు గండి కోట ప్రాజెక్టు ముంపు వాసుల సమస్యల పరి ష్కారం కోరుతూ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో కొండాపురంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట 48గంటల నిరాహారదీక్ష చేపడుతున్నట్లు సీపీఐ జమ్మలమడుగు ఏరియా కార్యదర్శి ఎం.వి సుబ్బారెడ్డి, మండల కార్యదర్శి మనోహర్ బాబులు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన కరపత్రంను స్థానిక కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని చిన్నపల్లి గ్రామానికి వెంటనే నష్టపరి హారంతో పాటు పునరావాసా ప్యాకేజీ అందచేయాలని, గండికోట ప్రాజెక్టు వల్ల సుగుమంచిపల్లె గ్రామంలో కొంత మేర ముంపునకు మాత్రమే గురైందని, దీంతో మిగతాగ్రామంలోని ఇళ్లలోని నీటి ఊటలు వస్తుండటం వల్ల గ్రామం మొత్తం ముంపుకింద గుర్తించాలన్నారు. గండికోట ప్రాజెక్టు నిర్మాణం వల్ల సర్వస్వం కోల్పోయిన ప్రతి కుటుంబానికి రెండు ఎకరాల ప్రభుత్వ భూమితో పాటు ప్రభుత్వం ఒక పరిశ్రమ ఏర్పాటుచేసి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25వ తేది నుండి 48గంటలు చేపట్టే నిరాహార దీక్షను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, రైతుసంఘం మండల అధ్యక్షులు జయంతు, ఆర్ఎంపీ డాక్టర్ ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడి లడ్డు 85 వేల రూపాయలకు పాడిన వెంకటసుబ్బయ్య

విశాలాంధ్ర - మైదుకూరు :మైదుకూరు మండలం తిప్పిరెడ్డిపల్లె గ్రామంలో విఘ్నేశ్వర సేవా సంఘం వారు నిర్వహించిన వినాయ కుడి లడ్డు వేలం పాటలో చీకిరి చిన్న వెంకట సుబ్బయ్య (మాజీ సింగిల్ విండో చైర్మన్, టీడీపీ నాయకుడు)85 వేల రూపాయలకు దక్కించు కున్నారు. కలశం శంబును 27 వేలతో కోటయ్యగారి గురెడ్డి, వేలంలో దక్కించుకున్నారు. చెరకు గడలను 11 వేల రూపాయలతో,కోటయ్యగారి నడిపి గురప్ప(పెద్ద బక్కన్న)లు వేలంపాట లో గెలుచుకున్నారు. వీరిని శాలువా తో సత్కరించారు.

సిపియస్‌పై మాట తప్పి మోసం చేయడం తగదు: ఎస్టీయు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అధికారంలోకి వచ్చిన వారంలోనే సిపియస్ ను రద్దుచేసి, ఓపియస్ ను అమలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి మాట తప్పి, ఉద్యోగులను మోసం చేయడం తగదని ఎస్టీయు జిల్లాశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.రమణారెడ్డి, వై.వెంకటసుబ్బయ్యలు పేర్కొన్నారు. గురువారం కడపలోని వివిఆర్ ఎస్టీయు భవన్ నందు రమణారెడ్డి, వెంకటసుబ్బయ్యలు మాట్లాడుతూ, ప్రతిపక్షనేతగా పాదయాత్ర సమయంలో ఇడుపులపాయ నుండి ఇచ్ఛాపురం వరకు సిపియస్ ను రద్దు చేసి, వెంటనే ఓపియస్ ను అమలు చేస్తామని చెప్పిన మాటలు నీటిమూటల చందాన మారిపోయాయన్నారు. ముప్పై సంవత్సరాలు ప్రభుత్వానికి, ప్రజలకు సేవచేసిన ప్రభుత్వ ఉద్యోగులు పదవీవిరమణ తరువాత జీవితాలకు భద్రత కలిగించే పెన్షన్ ఇవ్వడం ప్రభుత్వాల బాధ్యత అని చెప్పి, ఇపుడు మాత్రం ఆరోజు అవగాహన లేక హామీ ఇచ్చామని చెబుతూ, మాటమార్చి ప్రత్యామ్నాయంగా తలా తోక లేని జిపియస్ ను అమలు చేస్తామని చెప్పి, కేబినెట్ లో పెట్టి ఆమోదించడం సమంజసం కాదన్నారు.ఉద్యోగుల నోట్లో మట్టి కొట్టేలా వ్యవహరిస్తున్న ప్రభుత్వ తీరుపై ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆవేదనతో రగిలి పోతున్నారన్నారు. ఎటువంటి పరిస్థితులలో జిపియస్ ను అంగీకరించేది లేదన్నారు. సిపియస్ ను రద్దు చేయడం చేతకాకపోతే సిపియస్ నే కొనసాగించాలి తప్ప మరో దానిని ఉద్యోగులపై బలవంతంగా రుద్ది,చేతులు దులిపేసుకోవాలనుకోవడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమన్నారు. పదకొండో పిఆర్సీ విషయంలో కూడా ఇదే మాదిరి కమిటీ నివేదిక బయటపెట్టకుండా, బలవంతంగా పీఆర్సీని అమలు చేశారన్నారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదన్నారు. ఎటువంటి హామీ ఇవ్వని మనకంటే చిన్న రాష్ట్రాలైన ఛత్తీస్ గఢ్, పంజాబ్, రాజస్థాన్, జార్ఖండ్, సిక్కిం లాంటి రాష్ట్రాలు సిపియస్ ను రద్దు చేసి,ఓపియస్ ను అమలు చేస్తుంటే,మన ప్రభుత్వం మాత్రం అది సాధ్యం కాదని చెప్పడం చూస్తే,ఉద్యోగుల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధి ఏపాటిదో అర్థమవుతుందన్నారు. ఇలా ప్రతి విషయంలో ఉద్యోగులను దగా చేయడం ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు. బయటకు మాత్రం ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని చెబుతూ, ఉద్యోగులను నిలువునా మోసం చేస్తున్నారన్నారు.దేశ అత్యున్నత న్యాయ స్థానమైన సుప్రీంకోర్టు కూడా ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వడం ప్రభుత్వాల బాధ్యత అని గుర్తు చేసినప్పటికీ, దానిని కూడా తుంగలో తొక్కడం దుర్మార్గమన్నారు.బలవంతంగా అమలు చేయాలను కుంటున్న జిపియస్ ను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని, బలవంతం చేస్తే మరో ఛలో విజయవాడ లాంటి ఉద్యమాలు పునరావృతమవు తాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి, జిపియస్ ప్రతిపాదనను విరమించుకుని ఇచ్చిన హామీ మేరకు ఓపియస్ ను అమలు చేసి, తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తాం

విశాలాంధ్ర-సిద్ధవటం: దేశంలో కాంగ్రెస్ పార్టీ అధి కారంలో రావడా నికి కృషి చేస్తామని రాజంపేట నియో జకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేషన్ కన్వీనర్ తంబళ్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.మండల కేంద్రమైన సిద్ధవటంలో రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేషన్ సభ్యుడు చీకటి చార్లెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశాని కి రాజంపేట నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేషన్ కన్వీనర్ తంబళ్ల పల్లి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తంబళ్ల పల్లి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.బడుగు,బలహీన వర్గాలకు, మైనారిటీలకు, దళితులకు కుల,మత,వర్ణ బేధాలు లేకుండా దేశం బాగుప డాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి,రాజంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేషన్ సభ్యుడు చీకటి చార్లెస్ మాట్లాడుతూ సిద్ధవటం, ఒంటిమిట్ట, నందలూరు మూడు మండలాలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. కమిటీ సమావేశానికి సమయాన్ని కేటాయించి ముఖ్య అతిథిగా చంద్రశేఖర్ రెడ్డి హాజరవ్వటం సంతోషకరమన్నారు. అనంతరం సిద్ధవటం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బత్తెన భాస్కర్, ఒంటిమిట్ట అధ్యక్షులుగా కున్ల వేణుగోపాల్ రెడ్డి,నందలూరు అధ్యక్షుడుగా నార్ల వెంకటేష్ లను వారు ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో అత్తింజరి శ్రీనాథ్, కార్యకర్తలు సువార్తమ్మ, నారాయణ,జ్యోతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నా తల్లి సలహా మేరకే పాదయాత్ర చేశా: టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: నా తల్లి సలహా మేరకే తిరుమ లకు పాదయాత్ర చేశా నని టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నా రు. ఎనిమిది రోజుల తిరుమల పాదయాత్ర ముగించుకొని బుధవారం రాత్రికి ప్రవీణ్‌కుమార్ రెడ్డి చేరుకొని గురువారం ఉదయం తన కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ తాను జైలుకు వెళ్లినప్పుడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ కడప కేంద్ర కారాగారం నందు తనను, తన కుటుంబాన్ని పరామర్శించి భరోసా కల్పించారని, నేడు వారి కుటుంబం కష్టాల్లో ఉన్నందున తన తల్లి సూచనలు, సలహా మేరకు తిరుమత పాదయాత్ర చేశానని తెలిపారు. 220 కిలోమీటర్లు సాగిన పాదయాత్రకు అడుగడుగున టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అన్ని వర్గాల ప్రజలు బ్రహ్మరథం పలికారని అన్నారు. తిరుమల దర్శనం అనంతరం ముడుపులు చెల్లించి రాష్ట్రాన్ని జగన్ ప్రభుత్వం బారి నుండి కాపాడవలసిందిగా కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ వైఎస్ జబీవుల్లా, కౌన్సిలర్ మహమ్మద్‌గౌస్, పట్టణ అధ్యక్షుడు ఈవి సుధాకర్‌రెడ్డి, పట్టణ మహిళా అధ్యక్షురాలు బి.లక్ష్మినారాయణమ్మ, తిప్పిరెడ్డిపల్లె దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయకుడి నిమజ్జన వేడుకలు

విశాలాంధ్ర- లింగాల: పంచాయతీ పరిధిలోని దిగువ లింగాలలో గురు వారం వినాయకుడి నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని గ్రామస్తుల సహకారంతో కోదండ రామ స్వామి ఆలయం వద్ద వినాయకుడి ప్రతిమ నెలకొల్పారు. మూడు రోజుల పాటు పూజలు చేసి నిమజ్జనం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో చివరి రోజున భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

వెలుగు వృద్ధాశ్రమంలో ప్రపంచ అల్జీమర్స్ డే

విశాలాంధ్ర- మదనపల్లి : మదనపల్లి మండలం, కోళ్ళబైలు పంచాయతీ అమ్మచెరువు మిట్ట వెలుగు వృద్ధాశ్రమం ప్రపంచ అల్జీమర్స్ డే ఏరియా హాస్పిటల్, అసిస్టెంట్ ప్రొఫెసర్ , డిపార్ట్మెంట్ డాక్టర్ రాధిక మరియు బి. కొత్తకోట, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈ వ్యాధి నాలుగు దశలలో ఉంటుందనీ , అల్జీమర్స్ వ్యాధిలో మెదడు కణాలు దెబ్బ తినడం ప్రారంభమవుతాయని, ఇది ఒక దీర్ఘకాలిక న్యూరో డిజనరేటివ్ వ్యాధి అని, ఇది నెమ్మదిగా ప్రారంభమై కాలం గడిచే కొద్ది తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుందని, సాధారణంగా 65 ఏళ్ళ పై బడిన వారిలో కనిపించే వ్యాధిఅని జ్ఞాపకశక్తి మందగించడం దీని ముఖ్య లక్షణం అని వివరించారు. దీని సమస్య తగ్గించుకోవడానికి శారీరకంగా , మానసికంగా, ముఖ్యంగా చెస్, క్యారమ్స్ , వంటి ఆటలు ఆడటం వలన అల్జీమర్స్ వ్యాధి ని కొంతవరకు నివారించ వచ్చని, దీనికి కుటుంబ సభ్యుల పర్యవేక్షణలో ఉండాలని వివరించారు. వెలుగు కన్వీనర్ ఆర్. భాగ్యలక్ష్మి గారు, వెలుగు ప్రిన్సిపాల్ పి. లీనాకుమారి గారు, వెలుగు సోషల్ వర్కర్ యం. గీత, వెలుగు సిబ్బంది మరియు వృద్దులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పోలీసు రాజ్యం: టీడీపీ

విశాలాంధ్ర -మదనపలి: నియోజక వర్గం నిమ్మనపల్లి సర్కిల్ ఎన్టీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన తెలుగుదేశం శ్రేణులు ఈ సందర్భంగా రాజం పేట తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ జూన్ అక్బర్ టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ విద్యాసాగర్ మాట్లాడుతూ కక్షపూరితంగా జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడు మీద పెట్టిన కేసులు వీగిపోవాలని అలాగే పుంగనూరు అంగళ్లు లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల మీద పెట్టిన అక్రమ కేసులకు బెయిల్ వచ్చిందన్నారు జగన్మోహన్ రెడ్డి కక్షపూరితంగా మాజీ ముఖ్యమంత్రి మీద కేసులు పెట్టి శునకానంద పొందుతున్నాడని అమెరికా అధ్యక్షులతో సమావేశమైన చంద్రబాబునాయుడు రాజమండ్రి సెంట్రల్ జైల్లో పెట్టి అవమానిస్తున్నారని దేశ విదేశాల్లో బాబు మద్దతు చూసి ఈర్ష్యపడు తున్నారని వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో బాలు స్వామి మాజీ సర్పంచ్ చలపతి వెంకటేష్ నవీన్ చౌదరి మల్లికార్జున పురుషోత్తం ఉదయ్ కుమార్ నాగూర్ వలి వినోద్ వెంకటేష్ పాల్గొన్నారు.

చంద్రబాబు మద్దతుగా కొనసాగుతున్న దీక్షలు

విశాలాంధ్ర-బద్వేల్ : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డుకు మద్దతుగా బద్వేల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ శాసనసభ్యులు వారి తనయుడు యువ నాయకుడు రితీష్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో 9వ రోజు రిలే దీక్షలు కొన సాగుతున్నాయి. ఈ దీక్షలకు కలసపాడు మండల అధ్యక్షుడు ఖాజా రంతుల్ల సారధ్యంలో మండల నాయకులు, కార్యకర్తలు హాజరై దీక్షకు మద్దతు తెలిపారు. అనంతరం విజయమ్మ, రితీష్‌కుమార్‌రెడ్డిలు మాట్లాడుతూ చంద్ర బాబు నాయుడు కోసం మనం చేస్తున్న పోరాటం శాంతియుతంగా ఉండా లని ప్రపంచ దేశాల్లో దేశాధి నేతలు సైతం చంద్రబాబు అరెస్టును ఖండిస్తు న్నా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేదని న్యాయపోరాటంతోనే గెలుస్తామని మన నాయకుడు మచ్చలేని నాయకుడుగ మన ముందుకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అట్లూరు మండల పార్టీ అధ్యక్షులు పి.మల్లికార్జునరెడ్డి, బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రిషికేశవ, కొంకుల రాంబాబు, కొంకుల రవి, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె: రక్తదానం మరొకరికి ప్రాణదానం అని, అన్ని దానాలలోకెల్ల రక్తదానం ఎంతో గొప్పదని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, డీఎంహెచ్ఓ కొండయ్య , డి సి హెచ్ ఎస్ డేవిడ్ సుకుమార్లు పేర్కొన్నారు.గురువారం లక్కిరెడ్డిపల్లి లోని సామాజిక ఆరోగ్య కేంద్రం లో ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు.ముందుగా రూ.ఏడు కోట్ల నిర్మించిన ఆసుపత్రి నూతన భవనములోని అన్ని విభాగాలును వారు పరిశీలించారు.ఎక్స్రే , ఈసీజి గది, ఆపరేషన్ థియేటర్, రక్త నమూనాలకది, కాన్పులు రికార్డులును వారు పరిశీలించారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 50 మంది పైగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.రక్తదానం విషయంలో అపోహాలు అవసరం లేదని ఆరోగ్యంగా ఉన్నవారు ఎవరైనా రక్తదానం చేయుచున్నారు. రక్తాన్ని దానం చేస్తే ఇంకొకరికి ప్రాణాన్ని కాపాడిన వారమవుతారని చాలామంది రక్తం దొరక్క ప్రాణాలు కోల్పోతున్నారని అలాంటి వారిని ఆదుకోవడమే మానవ లక్షమన్నారు . చాలామంది ప్రమాదాల్లో గాయపడి తీవ్ర రక్తస్రావం అయ్యి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడేందుకు రక్తదానం దోహదపడు తుందన్నారు. అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి తో పాటు ఎంపీటీసీలు జగన్మోహన్ రెడ్డి, లక్ష్మినారాయణ, వైఎస్ఆర్సిపి యువత రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన దాతలకు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి, సహదేవరెడ్డి ల ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఇంచార్జి సూపర్డెంట్ ధరణి కుమార్,ఆసుపత్రి అభివృద్ధి డైరెక్టర్లు విజయ భాస్కర్, మహమ్మద్ రఫీ, గంగమ్మ ఆలయ చైర్మన్ సామల నరసింహారెడ్డి , సర్పంచ్ వెంకట నారాయణ రెడ్డి, ఎంపీటీసీ శంకర్ నాయుడు, ఉప సర్పంచ్లు రాజారెడ్డి ,సంజీవరెడ్డి వైద్యులు నవాజ్ , నిసార్ అహ్మద్, జీవన్, భరత్ కుమార్ రెడ్డి , సిబ్బంది రెడ్డి కృష్ణ,రెడ్డి కిషోర్ ,తదితరులు పాల్గొన్నారు.

25న విజయవాడలో మిడ్‌డేమీల్స్ కార్మికుల ధర్నా: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ సెప్టెంబర్ 25న విజయవాడలో నిర్వహించ తలపెట్టిన మహాధర్నా కార్యక్రమం సంబంధించిన కరపత్రాలను గురువారం కడప నగరంలోని మున్సిపల్ హైస్కూల్ (మెయిన్) నందు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి.బాదుల్లా మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులు జగనన్న గోరుముద్ద పేరుతో ఇస్తున్న మెనూఛార్జీలకు సంబంధం లేకుండా రోజుకో ఐటెంతో ప్రభుత్వం మెనూ తయారు చేసి వర్కర్లపై భారాన్ని మోపిందన్నారు. గత నాలుగున్నర సంవత్సర కాలంలో కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనం ముష్టి మూడు వేలు తప్ప జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒక్క పైసా పెంచలేదని ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలు నైనా పెంచేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. జగనన్న గోరుముద్ద తినని పిల్లలకు గుడ్డు, చిక్కీ ఇవ్వాలంటున్నారని, గుడ్డు ఉడకబెట్టడానికి అయ్యే గ్యాస్ ఖర్చు అదనంగా వర్కర్లపైనే భారం పడుతుందన్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థికి రూ.5.88, అప్పర్ ప్రైమరీ హై స్కూల్ విద్యార్థికి రూ.8.57 మెస్ చార్జీలు, నాణ్య మైన సన్నబియ్యం లేకుండా మంచి రుచికరమైన భోజనం పెట్టడం ఎలా సాధ్యమో ప్రభుత్వమే చెప్పాలన్నారు. కార్మికులపై రాజకీయ వేధింపులు పెరిగాయని, వీటిని అరికట్టాలని కోరారు. మెనూ ఛార్జీలు రూ.20కు పెంచాలనీ కోరారు. కనీస వేతనాలు ఇవ్వాలని, ప్రతీనెల ఐదో తేదీన వేతనం, బిల్లులు ఇవ్వాలనీ,గుర్తింపు కార్డులు, యూనిఫారాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఎస్.గౌస్, ఆసిఫా, గౌసియా, షకీలా అస్రాపునిస తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లాలో స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలని, పోలింగ్ స్టేషన్ల సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు. బుధవా రం కలెక్టరే ట్ లోని బోర్డు మీటింగ్ హాలులో ఓటర్ల జాబితా పరిశీలనపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్‌తో పాటు జేసీ గణేష్ కుమార్, కడప నగర మేయర్ సురేష్ బాబు (వైకాపా ప్రతినిధిగా), కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ డిఆర్వో గంగాధర్ గౌడ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ స్టేషన్ల చేర్పులు మార్పులు, తదితర సమస్యలపై వెంటనే తమకు తెలియజేయాలన్నారు. ఓటరు జాబితా ఇంటింటి పరిశీలన దాదాపు పూర్తి అయిందని, డెత్, షిఫ్టెడ్, రిపీటెడ్ ఓట్లను ఒకటికి రెండుసార్లు పరిశీలించడం జరిగిందన్నారు. జిల్లాలో ఓటర్ జాబితాకు సంబంధించి అందిన క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పక్కాగా పరిశీలన చేస్తున్నామన్నారు. అంతేకాకుండా రాజకీయ పార్టీల ప్రతినిధులందరూ తప్పులు లేని స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపకల్పనకు కృషి చేయాలన్నారు. జిల్లాలో డిలీట్ అయిన ఓట్లను బిఎల్వోలు పోలింగ్ స్టేషన్ వారీగా పరిశీలించడం జరిగిందన్నారు. జంక్ ఓటర్లను పరిశీలిస్తున్నామని ఇంకా ఎక్కడైనా ఒకే డోర్ నెంబర్లో 10 కంటే ఎక్కువ ఓట్లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం నియోజకవర్గాల వారీగా వివిధ అంశాలపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ చర్చించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.హరి ప్రసాద్ (తెదేపా), కానుగ దానం (బీఎస్పీ), జి. లక్ష్మణ్ రావు (బిజెపి), ప్రసాద్‌గౌడ్ (కాంగ్రెస్), డా.బి శ్రీనివాసులు (ఆప్) తదితరులతో పాటు కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెం దుల ఆర్డీఓలు ధర్మచంద్రారెడ్డి, శ్రీనివాసులు, వెంకట రమణ, వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ జ్ఞానేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

గడువు లోపు అభివృద్ధి పనులను పూర్తి చేయండి: ఓ ఎస్ డి

విశాలాంధ్ర - పులివెందుల : మోడల్ టౌన్ లో భాగంగా పట్టణంలో చేపట్టిన అభివృ ద్ధి పనులు నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఓఎస్‌డీ అనిల్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. ఇందులో భాగంగా అభివృద్ధి పనుల పురోగతిని పట్టణ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్‌తో కలిసి గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. మినీసెక్రటేరి యట్, సిటీ సెంట్రమ్, ఇంటర్నల్ రోడ్స్ అదే విధంగా రింగ్‌రోడ్ పనులు పరిశీలించారు. పనులు చేయకుండా ఆలస్యం చేస్తే కాంట్రాక్టర్లు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అనంతరం కృష్ణాలయం, శిల్పారామం, గురు కుల పాఠశాల, అగ్రికల్చర్, హార్టికల్చర్ కళాశాలలను సందర్శిం చారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ కళాశాల ప్రిన్సిపల్ సుశీల, అగ్రికల్చర్ ప్రిన్సిపల్ ఎంవీఎస్ నాయుడు వద్ద నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కళాశాలలకు సంబంధించిన కంప్యూ టర్స్, ఇంటర్నెట్ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని వారికి వివరించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తరగతి , హాస్టల్ గదులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, ఆర్‌అండ్‌బీ ఈఈ సిద్దారెడ్డి, డీఈ జగదీశ్వర్‌రెడ్డి, పోలీస్ హౌసింగ్ డీఈ మురళీకృష్ణ, ఎండోమెంట్ డీఈ గంగయ్య, మోడల్ టౌన్ అధికారులు పాల్గొన్నారు.

గడపగడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర -పులివెందుల: గడపగడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజే యడమే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యమని వైసిపి మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి అన్నారు. కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి సూచనల మేరకు పట్టణ పరిధిలోని గుంత బజార్ తదితర ప్రాంతాల్లో గురువారం నిర్వహించిన గడపగడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకం లభిస్తుందని ఆయన వెల్లడించారు. భవిష్యత్తు లో జరగబోయే ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డికి, అవినాష్ రెడ్డికి మద్దతు గా నిలవాలన్నారు. కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వల్లెపు వరప్రసాద్,సివిల్ సప్లైస్ రాష్ట్రడైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, ,వైస్ చైర్మన్ హఫీజ్, ఓతూరు రసూల్, , కౌన్సిలర్ లు , కోడి రమణ, పార్నపల్లి కిషోర్, ఖాదర్ భాష,సిద్దయ్య, మస్తాన్,బండి మల్లికార్జున్ రెడ్డి,కొండయ్య,కో ఆప్షన్ చంద్రమౌళి ,యార్వ వెంకట సుబ్బయ్య,, జేసీయస్ కన్వీనర్ చంద్రమౌళి, మహబూబ్ పీరా,భాష,ఆసిఫ్,జహీర్, కృష్ణ మూర్తి, రాజేష్ నాయుడు,సంపత్, గంగరాజు,కమీషనర్ నరసిం హ రెడ్డి,శానిటేషన్ అధికారి మురళి,టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్,మెప్మా సిబ్బంది,సచివాలయం సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది, నాయకులకు కార్యకర్తలు,అభిమానులు, పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు



విశాలాంధ్ర మైదుకూరు : మైదుకూరు మండలంలోని టీ కొత్తపల్లి గ్రామంలో వినాయక చవితి వేడుకలు నుండి గణనాథుని నిమర్జనం వేడుకల వరకు ఎంతో ఘనంగా నిర్వహించిన ఊరు వాడ ప్రజలు ఆటలు పోటీలతో మరియు రెండు రోజుల నుండి అన్నదాన చేయడం జరిగింది. ఒక లక్ష 80 వేలకు లడ్డు మరియు కలశం వెండి గణనాథుని తిను బండారాలు అన్ని వేలంలో గణనాథుని ఆశీస్సులతో పోటీపడి పొందడం జరిగింది. లడ్డు ఒక లక్ష 22000 వేల రూపాయలు బండి కుటుంబ సభ్యులు దక్కించు కున్నారు. కలిశం చెంబు 40 వేలకు మాదం నాగేశ్వరరావు దక్కించుకున్నారు. చెరుకు గడలు పూలదండలు సర్పంచ్ బండి నాగేంద్రబాబు 18 వేల రూపాయలకు దక్కించుకున్నారు. అనంతరం గణనాథుని నిమజ్జన వేడుకల సందర్భంగా డీజే డాన్స్ లతో కోలాహలంగా వినాయకుడి ఊరేగింపు కొనసాగడం జరిగింది.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి
ఎస్పీకి ఎపియుడబ్ల్యుజె వినతి

విశాలాంధ్ర బ్యూరో-కడప : వేంపల్లిలో విలేకరులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ కి ఎపియుడబ్ల్యుజె ఆధ్వర్యంలో జర్నలిస్టులు వినతిపత్రం సమర్పించారు. ఇసుక అక్రమ రవాణా చేస్తుంటే కవరేజ్ చేయడానికి వెళ్లిన 9 మంది పాత్రికేయులపై అక్రమ కేసులు బనాయించారని జిల్లా ఎస్పీకి సమర్పించిన వినతి పత్రంలో ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర కార్యదర్శి రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఇసుక తరలిస్తున్న ప్రాంతంలో అనుమతులు లేవని స్వయానా స్థానిక రెవెన్యూ అధికారులు చెబు తు న్నప్పటికీ జెపి కన్స్ట్రక్ష న్ వారు ఇసు కను తరలిస్తున్న టువంటి విషయాన్ని ఎస్పీ దృష్టికి జర్నలిస్ట్ సంఘాల నేతలు రామసుబ్బారెడ్డి , నారా యణ , శ్రీనాథ్ రెడ్డి వివరించారు. ఫిర్యాదు దారు డు తన ఫిర్యాదులో జర్నలిస్టు పనిచేసే సంస్థలను నమోదు చేయకుండా స్థానిక ఎస్ఐ తిరుపాల్ నాయక్ అత్యుత్సాహంతో మీడియా సంస్థల పేర్లను కూడా ఎఫ్ఐఆర్లో చేర్చారని వారు ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. జర్నలిస్టు సంఘాల నేతల వాదనకు జిల్లా ఎస్పీ స్పందిస్తూ జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులపై విచారణ చేయించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంఘాల నేతలు రామాంజనేయులు రెడ్డి , నూర్ భాషా , శివకేశవ రెడ్డి , సిద్దయ్య , సుబ్బారెడ్డి , రాజు జర్నలుస్టులు బాలకృష్ణ , జయచంద్ర , ఏవి సుబ్బారెడ్డి , రఘునాథరెడ్డి , ఖదీర్ , గఫార్ రహీం తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో ఎన్‌సిసి ఎంపికలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడానికి ఉత్తమ పౌరునిగా ఎదగడానికి ఎన్.సి.సి చక్కటి అవకాశం అని ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్.జి. రవీంద్రనాథ్ అన్నారు. కళాశాలలో ఈ నెల 22వ తేదీ అనగా శుక్రవారం 30 ఆంధ్ర బెటాలియన్ వారిచే 2023-24 సంవత్సరానికి కళాశాల ఆవరణంలో ఎన్.సి.సి ఎంపికలు నిర్వహించబడతాయని ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇతర సమాచారం కొరకు కళాశాల ఎన్.సి.సి అధికారులు లెఫ్టినెంట్ డాక్టర్ నీలయ్య, లెఫ్టినెంట్ మహేష్ ల ద్వారా పొందవచ్చని అన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం : కమిషనర్



విశాలాంధ్ర-యర్రగుంట్ల : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఈ తంతుకు పాల్పడే వారిపై చట్టపర చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎర్రగుంట్ల మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్ హెచ్చరించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వివాహానికి సంబంధించి వరుడి వయస్సు 21, వధువు వయస్సు 18 సంవత్సరాలు నిండి ఉండాలని గుర్తు చేశారు. కల్యాణ మండపాలు, షాదీఖానాలు, చర్చిల నిర్వాహ కులు ఈ అంశంలో ప్రభుత్వ నియమాలను తప్పక పాటించాలని ఆయన సూచించా రు. వధూవరుల ఆధార్‌కార్డులను పరిశీలిం చాలన్నారు. ఒకవేళ ఎవరైనా మైనర్లకు వివాహాలు చేయతల పెడి తే సెక్షన్ 10 ప్రకారం శిక్షార్హులు అవుతారని, అలాంటి వివాహా నికి హాజరైన వారికి కూడా ఈ సెక్షన్ వర్తిస్తుందని ఆయన గుర్తు చేశారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే టోల్‌ఫ్రీ నెంబరు 1098కి సమాచారం ఇవ్వాలని పగడాల కోరారు.

గురజాడకు ఘన నివాళి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎంతో ప్రసిద్ధిగాంచిన దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ వంటి ఎంతో ఉన్నతమైన గీతాన్ని అందించిన మహాకవి గురజాడ వెంకట అప్పారావు అని నగర ప్రముఖులు కొండా సుబ్బయ్య అన్నారు. మహాకవి రచయిత్ర గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా వారి కార్యాలయం నందు గురజాడ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రెండు రాష్ట్ర తెలుగు ప్రజలు గురజాడ అప్పారావు వారి గీతాలను ఎన్నటికీ మరువలేరని కావున ప్రతి ఒక్కరూ ఆ మహాకవి గురజాడ ను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గురజాడ సాహిత అభిమానులు అన్వర్, గోరా, సమీర్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీ ధరలకే ఎరువులు విక్రయించాలి

విశాలాంధ్ర వల్లూరు : ఎరువుల దుకాణం దారులు ఎరువులు ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ అమ్మ రాదని వ్యవసాయ సహాయ సంచాలకులు ఏ.వి. నరసింహారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వల్లూరులో ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారిని సాయి జ్యోతి కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల దుకాణాల్లో రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువుల నిలువలు మరియు ఈ ఫోర్స్ మిషన్ నిల్వలు స్టాక్ రిజిస్టర్లో బ్యాలెన్స్ వ్యత్యాసం లేకుండా చూసుకోవాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన ఎరువులు ,విత్తనాలు, పురుగుమందులు మాత్రమే అమ్మాలన్నారు. ప్రతి ఒక్క ఎరువుల దుకాణదారుడు షాప్ నందు స్టాక్ బోర్డు నందు ఎరువుల ధరలను రాయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎరువుల దుకాణదారులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా గంగమ్మ ఒడికి విఘ్నేశ్వరుడు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలో ఉన్న బ్రహ్మంసాగర్‌కు వివిధ గ్రామాల నుండి గంగమ్మ ఒడికి భారీగా మేళతాలాలు, మంగళవాయిద్యాలతో తరలించారు. ఈనెల 18వ తేది నుండి పూజలు అందుకున్న విఘ్నేర్లునికి ప్రతిరోజు ప్రత్యేకపూజలు అందుకొని, పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అందులో భాగంగానే పల్లెల నుండి బ్రహ్మంసాగర్‌కు తరలించారు. అన్నదాన కార్యక్రమాలు, కొత్తూరు గ్రామంలో అభయ విఘ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమాలు వజ్రాల బ్రహ్మయ్య ఆయన సతీమణి వెంకటలక్షుమ్మ కుమారులు రమేష్, వెంకట కుమార్, శ్రీలత, నాగలలితలు అన్నదానం చేపట్టారు. అల్పాహారం ఎన్ఆర్ఐ చంద్రశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను ఏర్పాటుచేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. 5రోడ్ల కూడలి నందు విఘ్నేశ్వరుని వద్ద భక్తులకు అన్నదానం చేశారు. ప్రభునగర్‌లో వెలిసి ఉన్న వరసిద్ధి వినాయక స్వామికి పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అన్నదానం చేశారు. రాత్రికి అల్పాహార విందును విశాలాంధ్ర విలేకరి నారాయణ, ఆయన సతీమని సునీతలు ప్రత్యేకంగ ఏర్పాటుచేశారు. అనంతరం గణనాధులను బ్రహ్మంసాగర్‌కు తరలించారు. బ్రహ్మంసాగర్ వద్ద ఎస్ఐ విద్యాసాగర్ ప్రత్యేకంగా తన సిబ్బందితో ఏర్పాట్లుచేశారు.

యర్రగుంట్లలో జూదాల జోరు

పోట్లదుర్తి కేంద్రంగా పేకాట- ఆ ఎనిమిది మంది అరెస్టు ఎప్పుడు- ఎస్పీ ఆశయం నెరవేరేనా

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పారిశ్రామిక ప్రాంతమైన ఎర్రగుంట్ల మండల పరిధిలో అసాంఘీక కార్యకలాపాలలో భాగమైన పేకాట జూదాలు జోరుగా నడుస్తున్నాయి. మండలంలోని ఎర్రగుంట్ల, చిలమకూరు, పోట్లదుర్తి ప్రాంతాలను కేంద్రాలుగా చేసుకొని ఈ తంతు కొనసాగిస్తున్నారు. తాజాగా పోట్లదుర్తి గ్రామ సమీపం ఆర్టీపీపీకి వెళ్లే దారిలోని నాపరాళ్ల గనుల వద్ద పేకాట ఆడుతున్న పది మందిని అరెస్టు చేసిన ఎర్రగుంట్ల పోలీసులు వారి వద్ద నుండి ఏకంగా సుమారు రూ.1.56లక్షలు స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. పోలీసులు మెరుపుదాడి చేసిన సమయంలో మరో 8 మంది పారిపోయినట్లు అధికారులు తెలిపి ఉన్నారు. వారిని కూడాత్వరలోనే అదుపులోకి తీసుకుంటామని చెప్పి ఉన్నారు. అయితే ఇప్పటి వరకు 8 రోజులు గడుస్తున్నా తప్పించుకున్న ఆ 8 మందిని అరెస్టు చేసిన దాఖలాలు లేవు. ఎర్రగుంట్ల పోలీసులు పోట్లదుర్తి గ్రామపరిసరాల్లోనే అనేక పర్యాయాలు జూదరులను అరెస్టు చేయడం జరిగింది. దీనిని బట్టి అక్కడ జూదం ఏ మేరకు కొనసాగుతోందో అంచనా వేయవచ్చు. అంతేకాకుండా ఈ గ్రామంలో మట్కా జూదం కూడా మూడు ఓపెన్లు, ఆరు క్లోజ్‌లుగా వర్ధిల్లుతున్నట్లు తెలుస్తోంది. ఎర్రగుంట్ల-కోడూరు గ్రామాల మధ్యలోని దొండపాడు వంక జువారి సిమెంటు పరిశ్రమ మైన్స్ సమీపంలో జూద కేంద్రం కొనసాగింది. అయితే జూదరులు తాజాగా తమ స్థావరాన్ని మరోచోటికి మార్చినట్లు తెలిసింది. అలాగే చిలమకూరు సమీపంలోని చిర్రాజుపల్లె, కర్నుగుంట పల్లె గ్రామాలకు చెందిన పంటపొలాల సమీపంలోని చీకిచెట్ల మాటున కూడా జూదాలు నడుస్తున్నట్లు తెలిసింది. మొత్తంగా మండలంలో అసాంఘీక కార్యకలాపాల జోరు యధేచ్ఛగా కొనసాగుతోందని చెప్పవచ్చు. ముఖ్యంగా శని, ఆదివారాల్లో ఈ తంతు అధికంగా కొనసాగుతున్నట్లు సమాచారం. ఎర్రగుంట్ల ప్రాంతానికి చెందిన మరికొందరు తమ ప్రైవేటు వాహనాల్లో జిల్లా కేంద్రమైన కడపకువెళ్లి పేకాట జూదాలు ఆడుతున్న తీరు చర్చనీయాంశంగా మారింది.

ఎస్పీ ఆదేశాలు అమలయ్యేనా..?: జిల్లా కొత్త ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సిద్దార్థ్ కౌశల్ జిల్లాలో ఎక్కడా అసాంఘీక కార్యకలాపాల ఉనికి ఉండకూడదని ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కిందిస్థాయి యంత్రాంగం ఎక్కడికక్కడ జూదాలు, మట్కా, క్రికెట్ బెట్టింగ్ వంటి కార్యకలాపాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటారో లేదో అన్న చర్చ సర్వత్రా కొనసాగుతోంది. ఎస్పీ ఇదివరకు పనిచేసిన ప్రాంతాల్లో అసాంఘీక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపారన్న కీర్తి గడించి ఉన్నారు. అంతే కాకుండా వివిధ కారణాలతో సుమారు 50 మంది సిబ్బందిపై చర్యలకు ఉపక్రమించిన నేపథ్యాన్ని కూడా పలువురు గుర్తుచేస్తున్నారు. ఎస్పీ ఉన్నతాశయాలు క్షేత్రస్థాయిలో అమలయ్యేందుకు ఏ మేరకు కృషి జరుగుతుందో వేచిచూడాల్సి ఉంది.

మాచుపల్లె బస్టాండ్‌ను పునర్నిర్మాణం చేయాలి

విశాలాంధ్ర- సిద్దవటం: కడప నగరం 26వ డివిజన్ పరిధిలోని మాచుపల్లి బస్టాండ్ ను, మరుగుదొడ్లను పునర్నిర్మాణం చేయాలని మాచుపల్లి బస్టాండ్ చుట్టుపక్కల గ్రామాల పెద్దలు, వైఎస్ఆర్సిపి సిద్ధపటం మండలం కన్వీనర్ నీలకంఠ రెడ్డి, సిద్ధవటం వైస్ ఎంపీపీ శ్రీనివాసుల రెడ్డి లు, ప్రజలు నగర మేయర్ కే సురేష్ బాబు, నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్‌కు గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సిద్ధవటం మండలం,చుట్టు ప్రక్కల 40 గ్రామాల ప్రజల సౌకర్యార్థం కోసం మాచుపల్లి బస్టాండ్లో బస్సు షెల్టర్, మరుగు దొడ్లు నిర్మించాలని కోరారు అలాగే బస్టాండ్ లో మరుగుదొడ్లు లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మాచుపల్లి బస్టాండ్‌ను పరిశీలించి బస్ షెల్టర్ పునర్ నిర్మించి, మరుగుదొడ్లను కట్టించి ప్రజల ఇబ్బందులు తీర్చాలని వారు కోరారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించినందుకు సిద్ధవటం మండల ప్రజలు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, నాగ సుబ్బారెడ్డి, ప్రసాద్ రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, ప్రతాపరెడ్డి, యానాద్ రెడ్డి, అయ్యవారు రెడ్డి, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతి భవిష్యత్‌కు మేలుకొలుపు గురజాడ

విశాలాంధ్ర-కాశినాయన : తెలుగు జాతి భవిష్యత్తుకు మేలుకొలుపు గురజాడ అని రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్ తెలుగు పండిట్ జ్యోతి మహేష్ కుమార్ పేర్కొన్నా రు. కాశినాయన మండలంలోని రెడ్డికొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలలో గురు వారం హెచ్.ఎం రవీంద్ర బాబు ఆధ్వర్యంలో మహాకవి గుర జాడ వేంకట అప్పా రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురజాడ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశము లో విద్యార్థులనుద్దేశించి వారు మాట్లాడుతూ అందరూ కళ్ళు మూసుకొని ధ్యానం చేస్తూ రాస్తే తెలుగులో తొలిసారిగా కళ్ళు తెరచి తన చుట్టూ ఉండే ప్రపంచం ఎటు పోతుందో గమనించి రచనలు చేసిన తొలి మేధావి గురజాడ అన్నారు. ప్రపంచ భాషా సాహిత్యాల తీరుతెన్నులు గమనించి తెలుగు భాషా సాహిత్యాలకు దిశానిర్దేశం చేసిన మార్గదర్శిగా గురజాడ ను అభివర్ణించారు. తెలుగు జాతి గర్వించదగ్గ కన్యాశుల్కం నాటకం సమాజం గుండెల్లోకి గురజాడ ఎక్కుపెట్టిన పెద్ద సెటైర్ అని వారు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాకా చంద్రశేఖర్, సురేష్ కుమార్, మహేష్ కుమార్, విజయలక్ష్మి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని పరిమళ జ్యోతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు గురజాడ జయంతి పై నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు తెలుగు పండిట్ జ్యోతి మహేష్ కుమార్ బహుమతులు అందజేశారు.

ఘనంగా వరసిద్ధి వినాయక ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర- సిద్ధవటం: సిద్ధవటం మండలం బెటాలియన్ దగ్గర వంసిద్ధి వినాయక ప్రథమ వార్షికోత్సవం వేడుకల్లో భాగంగా విఘ్నేశ్వరుని భక్తులు దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో భారీగా భక్తులు పాల్గొన్నారు. మొదటి సంవత్సరం వేడుకల్లో ఇంతమంది భక్తులు పాల్గొనడం చాలా గొప్ప విషయమని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు. స్వామి వారి లడ్డూ వేలం జరుగుతుందని అందరూ పాల్గొనాలని కమిటీ సభ్యులు తెలియజేశారు. మాకు అన్ని విధాల సకరించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అన్నప్రసాదానికి స్వచ్ఛందంగా అన్నప్రసాదాలు వితరణ చేసిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు దేవేంద్ర సునీల్ కుమార్, రమణారెడ్డి కృష్ణ యాదవ్ సుబ్రహ్మణ్యం వీరారెడ్డి పాల్గొన్నారు.

సీఎస్ఏ రేకులకుంట లాండ్స్కేప్‌లో ఎంఎస్ఎల్ఎంబీ సంఘం ఏర్పాటు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: రేకులకుంట పంచాయతీలో సబల్ ప్రాజెక్టు ద్వారా బహుల భాగస్వామ్య భూ ప్రాంత యాజమాన్య సంస్థ(ఎంఎస్ఎల్ఎంబి) ఏర్పాటుచేయుట కొరకు వాంపల్లె చెరువు గ్రామంలో సీఎస్ఏ సంస్థ వారు సీబీఓస్ తో మరియు మండల అధికారులతో మీటింగ్ ఏర్పాటుచేశారు. సబల్ పథకం భూసార పరిరక్షణ మరియు జీవ వైవిధ్యసంరక్షణ ముఖ్య ఉద్దేశంతో ఏర్పాటైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెయిన్ ఫారెస్ట్ అలయన్స్ కన్సల్టెంట్ హేమ హాజరయ్యారు. ఇప్పటివరకు ఈ ప్రాజెక్టు ద్వారా జరిగిన పనులు, చేయబోయే పనులు గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ మహేష్‌బాబు, మండల వ్యవసాయాధికారి ప్రవీణ్, హార్టికల్చర్ అధికారి శ్రీనివాసులు, ఉపసర్పంచ్ బసిరెడ్డి, మాజీ సర్పంచ్ వీరయ్యలు హాజరయ్యారు.

వినాయకుని దర్శించుకున్న పుత్తా

విశాలాంధ్ర - చెన్నూరు : వినాయక చవితి సందర్భంగా మండలంలో కొలువు దీరిన గణ నాథులను కమలాపు రం తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నర్సింహారెడ్డి పాత గాంధీ నగర్ లోని నీలం గోవిందరెడ్డి కాలనీ వాసుల ఆధ్వర్యంలో, అలాగే శివాలయం వీధిలో యువకులు కాలనీ వాసులు ఏర్పాటుచేసిన గణనాథులను గురువారం ఆయన దర్శించు కున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పుత్తా మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆనందోత్సాహాల మధ్య వినాయక నిమజ్జనాలు జరుపుకొని కుటుంబం అంతా సంతోషంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి, ఇంది రెడ్డి శివారెడ్డి, షబ్బీర్ హుస్సేన్, మన్నె మోహన్ రెడ్డి, కొండపేట సుధాకర్ రెడ్డి, జడ లక్ష్మీనారాయణ, కొక్కరాయ పల్ల సుధాకర్ రెడ్డి, జనసేన పార్టీ మండల నేత విశ్వం, టిడిపి యువ నాయకులు కల్లూరు ఓబుల్ రెడ్డి, బొమ్మన శ్రీకాంత్, ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

రెండో విడత జరిగిన ఎంబిబిఎస్ కౌన్సిలింగ్ అడ్మిషన్లను రద్దు చేయాలి: కాంగ్రెస్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించిన ఎంబీబీఎస్ రెండో విడత కౌన్సిలింగ్‌ను రద్దు చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. 54000 ర్యాంకు వచ్చిన బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థులకు రిజర్వేషన్ కేటగిరిలో సీట్లు కేటాయించి, 62000, 60000 పైన ర్యాంకు వచ్చిన విద్యార్థులకు ఓపెన్ కేటగిరీలో సీట్లు కేటాయించడం వలన చాలామంది రిజర్వేషన్ కేటగిరీలో సీట్లు పొందాల్సిన విద్యార్థులు నష్టపోయారని, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థులకు అన్యాయం జరిగిందని కలెక్టర్‌కి తెలియజేశారు. సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారం మొదటగా జనరల్ కేటగిరి కౌన్సిలింగ్ నిర్వహించి ర్యాంకర్ కు సీట్ కేటాయించాలి, తరువాత రిజర్వేషన్ కేటగిరీలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు సీట్లను కేటాయించాలి. కానీ యూనివర్సిటీ వారు నిబంధనలకు విరుద్ధంగా మొదటగా ర్యాంకు సాధించిన విద్యార్థులకు కూడా రిజర్వేషన్ కేటగిరీలో సీట్లు కేటాయించి తర్వాత ర్యాంకు వచ్చిన వారికి కూడా ఓపెన్ కేటగిరీలో కేటాయించడం ద్వారా రిజర్వేషన్ ద్వారా సీట్లు పొందాల్సిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు అన్యాయం జరిగిందని మొత్తం కౌన్సిలింగ్ పద్ధతిని కౌన్సిలింగ్ రద్దుచేసి మళ్లీ కౌన్సిలింగ్ నిర్వహించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టరేట్లలో వినతి పత్రాలు అందజేస్తున్నట్లు ఆయన కలెక్టర్ కి తెలియజేశారు. కలెక్టర్ విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధు రెడ్డి, అలీఖాన్, పుల్లయ్య, శివ, ఖాదర్ ఖాన్, ఇండ్లురి కృష్ణారెడ్డి, మామిళ్ళ బాబు, కొప్పూరి శ్రీనివాసులు, చంద్ర, ఫారుకు, శంకర్ పాల్గొన్నారు.

ఉరి వేసుకుని యువకుడు మృతి

విశాలాంధ్ర-కమలాపురం : నగర పంచాయతీ పరిధిలోని వినాయక నగర్ 15వ వార్డులో నివాసముంటున్న వెంపటి నవీన్ (26) ఉరి వేసుకొని మృతి చెందినట్లు ఎస్సై చిన్న పెద్దయ్య తెలిపారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ప్లాస్టిక్ వైర్ తో ఉరివేసుకొని యువకుడు బలవన్మరణం చెందాడని గురువారం సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతుని నివాసానికి చేరుకొని ఉరి వేసుకున్న గదిని పరిశీలించారు. మృతుడు కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు నగరంలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తూ ఉన్నాడు. ప్రేమించిన అమ్మాయి తనను కాదనీ వేరే అబ్బాయితో వివాహం జరగడంతో మనస్థాపానికి గురై ఉరి వేసుకొని చనిపోయినట్లు తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్సై చిన్న పెద్దయ్య తెలిపారు. అనంతరం శవపరీక్ష నిమిత్తం కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేపట్టారన్నారు.

నల్ల బ్యాడ్జీలు ధరించి మున్సిపల్ కార్మికులు విధులకు హాజరు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) పిలుపు మేరకు సిబ్బంది విధులకు హాజరయ్యారు. ఈ సంధర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన నూతన పెన్షన్ విధానం శాస్త్రీయత లేదన్నారు. మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న పర్మినెంట్ ఉద్యోగ, కార్మికులకు తెరవాల్సిన జీపీఎఫ్ ఖాతాలకు ప్రణాళికలే ఈ ప్రభుత్వం వద్ద లేవన్నారు. రెండున్నర సంవత్సరాలుగా కార్మికులకు అందివ్వాల్సిన సరెండర్ లీవుల ఎంక్యాస్‌మెంట్ విడుదల చేసే ఆలోచనే ఈ ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేస్తా అన్న హామీ హామీగానే మిగిలిపోయిందన్నారు. క్లాప్ ఆటో డ్రైవర్లకు కనీస వేతనాలు అందివ్వకుండా మోసం చేస్తున్నారన్నారు. మున్సిపల్ రంగంలో ఎన్ని విభాగాలల్లో ఏయే పనులు చేసే పొరుగు సేవల సిబ్బంది ఉన్నారో వారికి ఏ క్యాటగిరి క్రింద వేతనాలు చెల్లించాలో అటు అధికారులకు గానీ, ప్రభుత్వానికి నిర్దిష్టమైన నివేదిక లేదని ఫలితంగానే 11వ పీఆర్సీలో వేతనాల పెంపు జరగలేదన్నారు. ప్రభుత్వం కార్మిక సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు ముగిసేవరకు దశల వారీ ఆందోళన లు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి మధు, డిప్యూటి జనరల్ సెక్రటరీ రవిప్రసా ద్, రూబెన్స్, నిర్మళ, ఉపాధ్యక్షులు ప్రమీళ, నాగమ్మ, ఓబులేసు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కడప వైద్య కళాశాల ప్రిన్సిపల్‌కు పదోన్నతి

విశాలాంధ్ర-కడప : ప్రభుత్వ వైద్య కళాశాల బాధ్యత ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్న డాక్టర్ ఏ. సురేఖకు ఆడిషినల్ డిఎమ్ ఈగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదే పోస్టులో కొనసాగుతూ వైద్య కళాశాల రెగ్యులర్ ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వర్తించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. బాధ్యతలు స్వీకరించిన వైద్య కళాశాల ప్రిన్సిపల్ ను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, డాక్టర్ శ్రీనివాసులు, మెంటల్ విభాగం సీనియర్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకట్రాముడు, ఆ విభాగం యొక్క సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర-కమలాపురం : మండలంలోని ఎరువుల దుకాణాల ను సహాయ వ్యవసాయ సంచా లకులు ఏవి నరసింహారెడ్డి గురువారం తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా నరసింహారెడ్డి ఎరువుల రికార్డులు ఎరువుల నిల్వలు మరియు ఈ పోస్ మిషన్ నిల్వలు స్టాక్ రిజిస్టర్ లొ బ్యాలన్స్ ను వ్యాత్యాసం లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఎరువులను ఎంఆర్‌పి ధరలకంటే ఎక్కువ అమ్మరాదని తెలిపారు. వ్యవసాయశాఖ ద్వారా అనుమతి పొందిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు మాత్రమే అమ్మాలి, ప్రతి ఒక ఏరువుల దుకాణదారుడు షాప్ నందు స్టాక్ బోర్డు మరియు ఎరువుల ధరలను రాయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి వ్యవసాయ విస్తరధికారి పి. దస్తగిరి, దుకాణదారులు పాల్గొన్నారు.

33శాతం రిజర్వేషన్లలో బీసీ కోట ప్రకటించాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్లలో బీసీ కోటా ప్రకటించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ మాదాసు మురళీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మైదుకూరు రోడ్డులోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస ఆచార్యతో పాటు వివిధ కులాల బీసీ నాయకులతో నల్ల రిబ్బన్‌లతో నిరసన తెలిపారు. అనంతరం ఆయన కార్యాల యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాదాసు మురళీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్టిన మహిళా బిల్లు వాళ్ల దొరల పాలన పోయి దొరసానుల పాలన వస్తుంది తప్ప బీసీలకు ఈ బిల్లు వలన ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. ఇప్పటికైన బీసీ కోట కేటాయిం చాలని లేనిచో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వరికూటి సుబ్బరాయుడు, ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, నాయకులు వెంకటేష్, రాంసుబ్బయ్య, రమణయ్య, నాగరాజాచారి పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామికం

విశాలాంధ్ర-అట్లూరు : మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయ కుడు టీడీపీ జాతీయ అధ్యక్షు డు నారా చంద్రబాబు నాయుడు అరెస్టు రాజ్యాంగ విరుద్ధం అప్రజాస్వామికమని బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రుషికేశవ పేర్కొన్నారు. గురువారం విశాలాంధ్ర విలేకరి తో ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో అక్రమాలు జరిగితే సంబందిత ఐఏఎస్ అధికారులపై ఏ అధికారిపై చర్యలు తీసుకోకుండా ఎలాంటి ఆధారాలు లేకుం డా నేరుగా మాజీ సీఎం చంద్రబాబు నాయుడు ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. గవర్నర్ అను మతి లేకుండా మాజీ సీఎంను అరెస్టు చేయడం చట్టవిరుద్ధ మని పోలీసు వ్యవస్థను అడ్డంగా వినియోగించుకొని ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ ఇబ్బందులకు గురిచేయడం సరైంది కాదన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను నిరసన తెలిపే హక్కు భావప్రకటన స్వేచ్ఛను కాలరాస్తూ గృహనిర్బం దాలు, అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారన్నారు.

ఘనంగా వినాయకుని నిమజ్జనం వేడుకలు

విశాలాంధ్ర - లింగాల : నిమజ్జనం వేడుకలను లింగాల మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహిం చారు. పిల్లలు సైతం వేషదారణ వేసుకుని నిమజ్జనం వేడుకలలో పాల్గొన్నారు. ఎగువ లింగాలలో వినాయకునివద్ద ఉంచిన లడ్డు ప్రసాదంను గ్రామానికిచెందిన అన్వేష్ రెడ్డి 53వేల రూపా యల కు దక్కించుకున్నారు. దిగువలింగాల రామాలయం వద్ద గ్రామ స్తులు అన్నదానం చేసి ఘనంగా నిమజ్జనం వేడుకలు నిర్వహించారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా

కక్ష సాధింపు తోనే టీడీపీ నేతలపై అక్రమ కేసులు: బత్యాల

విశాలాంధ్ర -రాజంపేట: కక్ష సాధింపు తోనే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి టిడిపి నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ అనేక రకాలుగా ఇబ్బంది పెడుతున్నారని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజక వర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు గారు దుయ్యబట్టారు. చంద్రబాబుకు అరెస్టుకు నిరసనగా రాజంపేటలో బత్యాల ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారం 9వ రోజు చేరగా ఆ దీక్షలో ఆయన టిడిపి శ్రేణులు,జన సైనికులతో కలిసి పాల్గొని జగన్ పై ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ ప్రజాస్వామ్యతంగా చేపట్టే నిరసనలు పాదయాత్రలను అడ్డుకుంటూ జగన్ ఒక నియంతల వ్యవహరిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఆయన సొంత రాజ్యాంగం అమలు చేస్తున్నారని విమర్శించారు. అరెస్టులు గృహనిర్బంధాలతో తమ పోరాటాన్ని అడ్డుకోలేరని తెలిపారు. తెదేపా జనసేనకు పొత్తు కుదరడంతో వైకాపా నాయకులలో వెన్నులో వణుకు పుట్టిందని ఆరోపించారు. అలాగే గురువారం దీక్షా శిబిరంలో పాల్గొన్న టిడిపి కుటుంబ సభ్యులతో కలిసి బాబుతో నేను కరపత్రాలను చూపిస్తూ బాబు గారి పై పెట్టిన అక్రమ కేసులను తొలగించి వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం డౌన్ డౌన్ అని, రాజారెడ్డి రాజ్యాంగాన్ని విడనాడి - అంబేద్కర్ రాజ్యాం గాన్ని అమలు పరచాలని నినాదాలు చేశారు. రాజంపేట నియోజక వర్గంలో బత్యాల ఆదేశానుసారం సిద్ధవటం మండలంలోని పలు గ్రామాల నుండి బాబుతో నేను, నేను సైతం బాబు కోసం అని రాసి 1100 పోస్ట్ కార్డులను రాజమండ్రి సెంట్రల్ జైలుకు పోస్ట్ చేశారు, ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గం లోని అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు, బూత్ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రేమాలయంలో అన్నదానం

విశాలాంధ్ర-రామాపురం: లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి ఆధ్వర్యంలో డి.మహేంద్ర తన కుటుంబ సంక్షేమం కోసం గురువారం రామాపురం మండలం బండపల్లి పంచాయతీ ప్రేమాలయం ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని. లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ జరిగిందనీ అధ్యక్షులు లయన్ పిఎస్ హరినాథ్ రెడ్డి తెలిపారు.అనంతరం దాత డి.మహేంద్ర మాట్లాడుతూ నా వంతుగా నా కుటుంబ సంక్షేమం కోసం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరెంటి వెంకటన్న, శ్రీమతి వెంకటమ్మ ,కోడలు మౌనిక ,మనవరాలు శ్రీజ, మనోజ్ఞ ,మనవడు భాను ,వెంకట్, ఆశ్రమం మేనేజర్ సుబ్బయ్య పాల్గొన్నారు.

త్రోబాల్ పోటీల్లో రన్నర్‌కు ఎంపికైన నీలకంఠరావుపేట పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర-రామాపురం : నియోజకవర్గ స్థాయిలో జరిగిన అండర్ 14 అండర్ 17 త్రో బాల్ పోటీలలో నీలకంఠరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు విద్యార్థిని విద్యార్థులు ఎంపికైనట్టు పిడి నరేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. అండ్ర్ 17 కి ఎంపికైన వారు లక్ష్మణ్ .హరీష్ .కృష్ణ బాబు. గణేష్. సుబ్బరామయ్య .అండర్ 14 కు నాగచైతన్య .హర్షవర్ధన్. బాబు. సాగర్. భరత్ .సుశాంత్.లు ఈ పోటీలలో అయినట్లు ఆయన తెలిపారు. త్వరలో జిల్లా స్థాయిలో త్రో బాల్ పోటీలు జరుగుతాయని ఆయన తెలిపారు.

ఆధునిక భాష ఆధ్యుడు మహాకవి గురజాడ

విశాలాంధ్ర-గాలివీడు: ఆధునిక భాష ఆద్యుడు మహాకవి గురజాడవెంకట అప్పారావు అని ప్రధానోపాధ్యాయులు గౌస్ మొహిద్దీన్ అన్నారు.గురువారం మండలకేంద్రం లోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురజాడ అప్పారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధునిక తెలుగు భాష కోసం ఎంతో కృషి చేశారని అన్నారు.ఆయన రచనల్లో ముఖ్యంగా కన్యాశుల్కం నాటకం ద్వారా బాల్యవివాహాలు వలన కలిగే నష్టాలను నాటకం ద్వారా ప్రదర్శనలు జరిగాయని తెలిపారు.

వినాయకుని లడ్డు రూ.50,116 వేలంపాట

విశాలాంధ్ర-సుండుపల్లి: మండల కేంద్రానికి సమీపంలోని అగ్రహారంలో ఏర్పాటుచేసిన వినాయకుని మండపం వద్ద అర్ధరాత్రి జరిగిన లడ్డూ వేలంలో వైసీపీ నాయకులు యర్రపురెడ్డి రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో వేలం పాట పాడారు మర్రిపాటి ఆదిరెడ్డి శాంతమ్మ కుటుంబ సభ్యులు 50,166 రూపాయలకు వేలంలో పాడినట్లు వినాయక కమిటీ సభ్యులు తెలిపారు. వినాయకుని ఆశీస్సులు ఎల్లవేళలా ఆ కుటుంబ సభ్యులకు ఉండాలని కమిటీ సభ్యులు పూజలు నిర్వహించారు.

10 లీటర్ల సారాయి స్వాధీనం

విశాలాంధ్ర-పీలేరు: 10 లీటర్ల సారాయి స్వాధీనంతో పాటు ఒకరిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ. గురుప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా సీఐ మాటలాడుతు తమకు రాబడిన సమాచారము మేరకు కె .వి . పల్లి మండలము, కురవపల్లి వడ్డే పల్లి గ్రామములో దాడులు చేయగా అదే గ్రామానికి చెందిన కె . వెంకట రమణ అనే అతను 10 లీటర్ల సారాయి కలిగి ఉండగా అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని అలాగే రిమాండ్ కూడ తరలించడం జరిగిందని తెలిపారు.ఈ దాడులలో పీలేరు ఎస్ ఈ బి ఎస్ ఐ.లక్ష్మి నరసయ్య, కానిస్టేబుల్ లు సుధాకర్, బాలకృష్ణ, గంగా మహేశ్వరి లు పాల్గొన్నారు.

ముదివేడు లిఫ్ట్ ఇరిగేషన్ భూసేకరణ పూర్తి చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలోని ముదివేడు రిజర్వాయర్ లిఫ్ట్ ఇరిగేషన్ భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ముదివేడు లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు భూసేకరణ, సహాయ పునరావాస కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లాలోనీ ముదివీడు రిజర్వాయర్ పరిసర ప్రాంతాలకు సంబంధించి సాగు, త్రాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు చేపట్టిన ముదివేడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ భూసేకరణను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ రిజర్వాయర్ నిమిత్తం ముంపుకు గురి అయ్యే గ్రామాల బాధితుల పునరావాస లేఔట్లలో వేగంగా మౌలిక వసతులు కల్పించాలన్నారు. ముదివేడు రిజర్వాయర్ కి సంబంధించిన భూసేకరణపై నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అవార్డ్స్ పాస్ చేసిన భూమికి సంబంధించి లబ్ధిదారులకు త్వరగా పరిహారం పంపిణీ పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఇంకా చేయాల్సిన భూసేకరణలో ప్రభుత్వ భూమి, పట్టా భూమి, డీకేటి, అసైన్మెంట్ భూముల వివరాలను ఆయా తాసిల్దారులను అడిగి తెలుసుకున్నారు. పట్టా భూములకు సంబంధించి ఫామ్- సి లో నివేదిక సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, మదనపల్లి ఆర్డిఓ మురళి, పంచాయతీరాజ్ ఎస్ ఈ కృష్ణమూర్తి, ల్యాండ్ అండ్ సర్వే ఏడి జయరాజు, సంబంధిత తాహసిల్దార్లు పాల్గొన్నారు.

రీ-సర్వే పగడ్బందీగా నిర్వహించాలి: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రీ-సర్వే కార్యక్రమాన్ని పగడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం విజయవాడ సిసిఎల్ఏ కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్ లు, జాయింట్ కలెక్టర్లతో రీ-సర్వే పై భూ పరిపాలన ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ గిరీష మాట్లాడుతూ.జిల్లాలో రెండవ దశ రీ సర్వే కార్యక్రమం పకడ్బందీగా పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. అన్నమయ్య జిల్లాలో ఫేస్ 2 కింద పెండింగ్లో ఉన్న భూహక్కు పత్రాలు త్వరగా పూర్తి చేయాలన్నారు. భూహక్కు పత్రాల పంపిణీ నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సర్వే పూర్తి అయిన గ్రామాలలో హద్దురాళ్లను తప్పనిసరిగా పాతించాలన్నారు. ప్రణాళిక బద్ధంగా సరైన కార్యాచరణ రూపొందించుకొని హద్దురాలు నాటే ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ , ఏడి జయరాజు పాల్గొన్నారు.

మీట్స్ కళాశాలలో ప్రపంచ శాంతి దినోత్సవం

విశాలాంధ్ర -మదనపల్లి: మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు ప్రపంచ శాంతి దినోత్సవం ను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్ర మం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పీ.రామనాథన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 21 తేదీన అంతర్జా తీయ శాంతి దినోత్సవం ను జరుపుకుంటామని అంతర్జాతీయంగా కాల్పుల విరమణ, అహింస, శాంతి, సోదరభావాల సాధన కోసం ఈ దినోత్సవాన్ని జరుపుకుంటామని ఆయన అన్నారు. ఎటువంటి అల్లర్లు, ఘర్షన్లు కేకుండా శాంతియుత జీవనానికే ప్రజానీకం మొగ్గు చూపాలని, శాంతి కపోతాలు ఎగరవేసి శాంతిపట్ల తమకు గల విశ్వాసాన్ని చాటాలని ఆయన అన్నారు. ఆలోచనలు పాజిటివ్ గా ఉంటే మానవ సంబంధాలు కూడా బాగుంటాయి. మనకు మనస్సు శాంతంగా ఉంటె క్రొత్త ఆలోచనలు కు నాది వేయవచ్చని ఆయన అన్నారు. కార్యక్రమం లో క్లబ్ కో ఆర్డినేటర్ డాక్టర్ సమీనా, లిటరేచర్ క్లబ్ కో ఆర్డినేటర్ శ్రీ గణేష్ , పార్వతి మరియు విద్యార్థులు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. లిటరేచర్ క్లబ్ వారు అంతర్జాతీయ శాంతి దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్స్ మరియు బహుమతులు అందజేశారు.

పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర -రామసముద్రం: పంచాయతీ కేంద్రమైన తమ గ్రామంలో సాధారణ ఎన్నికలకు పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని మండలంలోని కమ్మవారి పల్లి గ్రామస్తులు తహసిల్దార్ దైవరాజన్ కు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా గురువారం తాసిల్దార్ కు మదనపల్లి ఆర్డీవోకు అన్నమయ్య జిల్లా కలెక్టర్కు ఎన్నికల కమిషన్ కు తమ సమస్యను అర్జీరూపంలో ఇచ్చినట్లు చెప్పారు స్థానిక ఎన్నికలు ఓటర్లు కమ్మవారి పల్లెలోనే వినియోగించుకుంటున్నారని సాధారణ ఎన్నికలు తమ గ్రామంలోని వినియోగించుకునేందుకు అధికారుల అవకాశం కల్పించాలని కోరారు కమ్మవారిపల్లె నుండి సాధారణ ఎన్నికలకు ఓటు వేసేందుకు ఏడు కిలోమీటర్లు వెళ్లి కాప్పల్లి గ్రామంలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు ఓటర్ల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు కార్యక్రమంలో సర్పంచ్ ఇంజం వెంకటరమణ మాజీ ఎంపీటీసీ చలపతి నాయుడు రామకృష్ణ శ్రీరాములు రెడ్డప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం అభినందనీయం: ఎస్ఐ

విశాలాంధ్ర-గాలివీడు: అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని గాలివీడు ఎస్సై వెంకట శివకుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం వద్ద వినాయక మండపంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తికి తోడు సేవాకార్యక్రమాలను సమ్మిళితం చేస్తూ అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం ఆదర్శప్రాయం అన్నారు. అన్నదానంలో భక్తులకు ప్రసాదంతో పాటు అన్నార్తుల ఆకలిని తీర్చే ఆశ్రమాలుగా వినాయక మండపాలు నిలవడం హర్షదాయకమన్నారు. ఈకార్యక్రమంలో ఏఎస్సై అంజిరెడ్డి,వినాయక విగ్రహ కమిటీ సభ్యులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మా కుటుంబం రుణపడి ఉంటుంది: తనూజారెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: తమ కుటుంబం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు రుణపడి ఉంటుందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లారి కిషన్ కుమార్ రెడ్డి సతీమణి నల్లారి తనుజా రెడ్డి అన్నారు.గురువారం ఆమె వాల్మీకిపురం మండలంలోని మంచూరు, శాకం వారి పల్లె, చింతపర్తి, జర వారి పల్లె మరియు వాల్మీకిపురం టౌన్ లో విస్తృతంగా పర్యటించారు. నిష్కారణంగా వైకాపా కేసులు బనాయించి తమ కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారికి ధైర్యం కల్పించేందుకు ఇండ్లకు వెళ్లి కుటుంబ సభ్యులకు మేమున్నామని భరోసా కల్పిస్తూ పర్యటిస్తున్నామని ఆమె తెలిపారు. బాధితుల కుటుంబాలలో నెలకొన్న అనిచ్చితిని, ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అందరితో ఆప్యాయంగా మాట్లాడి విమర్శ మనం చేయనవసరం లేదని ప్రజలు ఓటు రూపంలో అధికార పార్టీకి తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉండారని ఆమె అన్నారు. కొనసాగిన ఆమె పర్యటన పార్టీ శ్రేణులకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది. అడుగడుగునా అపూర్వ స్వాగతం లభించింది.

ఫారెస్ట్ అధికారిపై దాడి చేసిన వారిని శిక్షించాలి

విశాలాంధ్ర-మదనపల్లి: ఫారెస్టు అధికారిపై దాడి చేసిన వారిని శిక్షించాలని మదనపల్లె అటవీశాఖ విశ్రాంత ఉద్యోగ సంక్షేమ సంఘ నేత రెడ్డెప్ప డిమాండ్ చేశారు. మదనపల్లె పారెస్ట్ ఆఫీసు వద్ద ఆ సంఘం నేతలతో నిరసన తెలిపారు. అనంతరం ఎఫ్ఆర్ఓ మాధవరావుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రెడ్డప్ప మాట్లాడుతూ.. జిల్లా ఫారెస్ట్ అధికారి వివేక్‌పై దాడిని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అటవీ సిబ్బంది ముక్త కంఠంతో ఖండించాలన్నారు. డాడీ కి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకునే వరకు రాష్ట్రవ్యాప్తంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలపాలని పిలుపునిచ్చారు.

దివ్యాంగులపై అధికారుల నిర్ధయ

విశాలాంధ్ర -మదనపల్లి: అన్నమయ్య జిల్లా మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం మెగా సదరం క్యాంపు జరిగింది. దివ్యాంగులు సర్టిఫికెట్ల కోసం వివిధ ప్రాంతాల నుంచి వ్యయ ప్రయాసలకోర్చి శిబిరానికి వచ్చి అధికారుల వద్ద వికలత్వ ధృవ పత్రాలను తీసుకోవడానికి నానా తంటాలు పడ్డారు. అధికారులు అడిగిన అన్ని పత్రాలు సమర్పించారు. వారు పత్రాలు సమర్పించిన కొంత సేపటికే అక్కడి సిబ్బంది క్యాంపు వద్దే ఆ పత్రాలు పారేయడంతో నడవలేని దివ్యాంగులు వాటిని వెతుక్కోవడం పలువురి హృద యాలను తీవ్రంగా కలిసివేసింది. దివ్యాంగులపై నిర్ధయచూపడం తగదంటూ దివ్యాంగులకు సహాయకులుగా వచ్చిన అటెండర్లు పలువురు అధికారులు, సిబ్బంది తీరుపై దుమ్మెత్తి పోసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆధారాలుపారేస్తే ఇక వికలత్వ ధ్రువీకరణ పత్రాలు ఎలా ఇస్తారో.. వేచి చూడాల్సి ఉంది.

చంద్రబాబు బెయిల్ రావాలని వినాయకునికి మొక్కలు

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట నియోజక వర్గంలోని రాజంపేట పట్టణంలో పలువురి టిడిపి అభిమానుల ఆహ్వానం మేరకు హాజరై గణేష్ ని మండపం వద్దకు చేరుకున్న జగన్ రాజుకి డప్పు వాయిద్యాలతో మరియు టపాసులు పేలుస్తూ ఘన స్వాగతం పలికారు. రాజంపేట మండలం ఊటుకూరు గ్రామపంచాయతీ గ్రామస్తులు మరియు రాజంపేట టిడిపి మండల అధ్యక్షుడు సతీష్ కుమార్ రాజు ఆహ్వానం మేరకు హాజరైన చమర్తి జగన్ రాజు.రాజంపేట ఊటుకూరు గ్రామపంచాయతీలోని పలు గణేష్‌ని మండపాల వద్దకు చేరుకుని గణనాథునికి పూజలు చేయిం చారు.రాజంపేట మరియు తిరుపతి బైపాస్ నందు గల మొదటి విగ్రహం నందు గణేష్ నికి పూజలు చేయించి చంద్రబాబు నాయుడుకి తొందరగా బెయిల్ మంజూరు కావాలని ఆ గణనాథుని వేడుకొని 101 కొబ్బరికాయలు చమర్తి జగన్ రాజు కొట్టారు. మా నాయకుడు చంద్రబాబు నాయుడు ఆయురా రోగ్యాలతో ఉండాలని దేవున్ని ప్రార్థిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో రాజం పేట మండలం టిడిపి ఉపాధ్యక్షుడు సతీష్ కుమార్ రాజు, నాగేంద్ర, వెంకటేష్, సుబ్రహ్మణ్యం, శివ, హరి, దాసరి రాజు, వాణి, శంకర్, సుబ్రహ్మణ్యం రాజు, రవిడి చెంగల్ రాజు, కొండయ్య రాజు, గణేష్ బాల, మురగరాజు, విష్ణువర్ధన్ రాజు, యూత్ లీడర్ శివప్రసాద్, భక్తులు, మరియు టీడీపీ శ్రేణులు, యువత భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

మండల సభ వాయిదా



విశాలాంధ్ర -సుండుపల్లె : గురువారం ప్రజా ప్రతి నిధులు ఎమ్మెల్యే అందు బాటులో లేని కారణంగా మండల సర్వసభ్య సమా వేశం వాయిదా పడింది ప్రజా ప్రతినిధులు ఎవ్వరు హాజరు కాకపోవడంతో కోరం లేదని సమా వేశాన్ని రద్దు చేస్తున్నట్లు వేస్తున్నట్లు ఎంపీడీవో రామచంద్ర తెలిపారు.తదుపరి సమావేశం ఎప్పుడు ఉన్నది చెబుతామన్నారు అయితే ఎమ్మెల్యే సర్వసభ్య సమావేశానికి రావడం లేదని, ముందుగానే ప్రజా ప్రతినిధులకు ఎంపీడీవో కిందిస్థాయి సిబ్బంది బుధవారం రాత్రి సమాచారాన్ని అందించినట్లు సమాచారం. ఈ కారణంగానే ప్రజా ప్రతినిధులు, ఎంపీపీ, జడ్పిటిసిలు ఈ సమావేశానికి హాజరు కాలేదని స్పష్టంగా తెలుస్తోంది. మండల వ్యాప్తంగా మంచినీటి సమస్యతో పాటు అనేక సమస్యలతో ప్రజలు సతమతం అవుతుంటే ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరగాల్సిన సమావేశం వాయిదా పడటం గమనర్హం.ఈ సమావేశానికి డిప్యూటీ తాసిల్దార్ సురేంద్ర రెడ్డి,వ్యవసాయ శాఖ అధికారి మహబూబ్ బాషా, పిఓపిఆర్డి సురేష్ బాబు,ఏపీ ఓ మాలిక్ భాష, బత్రాజుల సంఘం అధ్యక్షుడు రామ్మోహన్ రాజు, ఐసిడిఎస్ సిబ్బంది, వైద్య సిబ్బంది ఈ సమావేశానికి హాజరయ్యారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలు..

విశాలాంధ్ర-మదనపల్లి : టాటా ఏస్ ఢీకొని దంపతులు తీవ్రంగా గాయపడ్డ సంఘటన బి.కొత్తకోట మండలంలో గురువారం జరిగింది. ఇందుకు సంబంధించి బి కొత్తకోట పోలీసులు బాధితుల కుటుంబీకులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తోకలవారిపల్లెకు చెందిన దంపతులు బి.శంకర(35) తన భార్య కళావతి(25)తో కలిసి తంబళ్లపల్లి మండలంలోని దండువారిపల్లికి వినాయకుని పండుగకు వెళ్లారు. అక్కడ పని ముగించుకుని ఇద్దరు తిరిగి స్వగ్రామం వస్తుండగా, మార్గ మధ్యంలోని కాడ్లమడుగు క్రాస్ వద్ద ఎదురుగా వస్తున్న టాటా ఏస్ వాహనం దంపతులు ప్రయాణిస్తున్న బైకును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడగా స్థానికులు గమనించి 108 సాయంతో గాయపడ్డ వారిని వెంటనే మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. అత్యవసర విభాగం వైద్యులు వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందించి శంకర ఆరోగ్యం కుదుటపడకపోవడంతో మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతికి వెళ్లాలని రెఫర్ చేశారు. గాయపడ్డ వారిలో కళావతికి ఆరోగ్యం నిలకడగా ఉండడంతో జిల్లా ఆస్పత్రిలోనే చీకటి పొందుతోంది. ఘటన సమాచారం అందుకున్న బి కొత్తకోట పోలీసులు ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చంద్రబాబు అరెస్టు తీరు అప్రజాస్వామికం : టిడిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ప్రధాన ప్రతిపక్ష నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టు తీరు అప్రజాస్వామికమని టిడిపి రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు పులేల రమేష్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా నియోజక వర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథ నాయుడు ఆధ్వర్యంలో టిడిపి ప్రధాన కార్యాలయం వద్ద కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారానికి 9 వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ వైసిపి సిద్ధాంతాలకు విలువలు లేవని నీచ రాజకీయాలకు పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక వ్యక్తి కో, పార్టీ కో చెందిన విషయం కాదని ప్రజాస్వామ్యానికి వచ్చిన ముప్పుగా గుర్తించాలన్నారు. రాష్టంలో రాక్షస పాలన కొనసాగు తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సినీ పరిశ్రమలో కొంత మంది చంద్రబాబు అరెస్టును ఖండించడానికి భయపడుతున్నారని,తమపై కూడ కేసులు పెట్టి వేధిస్తారేమోనని జంకుతున్నారన్నారు. 2024 లో టిడిపి విజయాన్ని ఎవరూ అపలేరన్నారు. కమతం నాగరాజు, గుంటుమడుగు వెంకటేశ్వరరాజు, సయ్యద్ మెహతాజ్ బేగం, అనితదీప్తి, కటికం సునీత, పెరుగు కృష్ణయ్య నాయుడు, కరీముల్లా , కొమ్మా శివ, పోకల మణి, మద్దిన గిరినాయుడు, నాగినేని వెంకటరమణ, కస్తూరి నాగరాజచౌదరి, ముద్దలూరు నరసింహరాజు, ధనంజయరాజు, జయరామరాజు, వలిమి కుమార్, తేనేపల్లి చిన్న తదితరులు ఎత్తున పాల్గొని చంద్రబాబు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించారు.

మహనీయుడు గురజాడ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సమాజంలో ఉన్న అసమానతలను రూపు మాపుటకు నిరంతరం కృషి చేసిన మహనీ యుడు గురజాడ వెంకట అప్పారావు అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.నాగరాజనాయుడు కొనియాడా రు.గురువారం నవయుగ వైతాళి కుడు గురజాడ వెంకట అప్పారావు 161 వ జయంతి సందర్భంగా కె.బుడుగుంటపల్లి గ్రామపంచాయ తీలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన గురజాడ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కన్యాశుల్కం నాటకం ద్వారా బాల్య వివాహాలను సమూలంగా నిర్మూలిం చాలని సమాజంలో చైతన్యం తీసుకువచ్చారని పేర్కొన్నారు. తెలుగు ఉపన్యాసకులు దాసరి మోషే మాట్లాడుతూ దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని సమాజ హితం కోరిన గురజాడ అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో అకడమిక్ కో ఆర్డినేటర్ డా.జి రమేష్,వైస్ ప్రిన్సిపాల్ డా.కె రమేష్,ఐక్యుఎసి కో ఆర్డినేటర్ డా.జి దయానందం, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డా.ఎస్ సుబ్రమణ్యం రాజు, అధ్యాపకులు డా.జి శివయ్య, జి.సౌజన్య, వెంకటరమణ, విశ్వనాథ్, సురేంద్ర, విద్యార్థిని విద్యార్థు లు పాల్గొని గురజాడ కు నివాళులు అర్పించారు.

అభ్యుదయ కవితా పితామహుడు గురజాడ

విశాలాంధ్ర- నందలూరు : దేశమును ప్రేమించుమన్నా... పుత్తడి బొమ్మ పూర్ణమ్మ... కన్యక ... కన్యాశుల్కం వంటి రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు కృషిచేసిన అభ్యుదయ కవితా పితామహుడు గురజాడ వెంకట అప్పారావు అని వక్తలు కొనియాడారు. మండ లంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం తెలుగు పండితులు గంగనపల్లె వెంకటరమణ ఆధ్వర్యంలో సంఘసంస్కర్త, మహాకవి గురజాడ అప్పారావు 161వ జయంతి వేడుకలను నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు జయలలిత కుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల విద్యాశాఖాధికారి ఎల్. నాగయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశమును ప్రేమించు మన్నా అనే గేయం దేశభక్తిని ప్రబోధించి, దేశాభివృద్ధికై ప్రజలను కర్తవ్యో న్ముఖులను చేసిందన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు దేశమును ప్రేమించుమన్నా అంటూ ఆలాపించిన దేశభక్తి గేయం అందరినీ అలరించింది. ఈ కార్యక్రమం లో తెలుగు ఉపాధ్యాయులు రమణమ్మ, ఖాదర్ బాషా, డాక్టర్ నాగేంద్రప్రసాద్, ఆనందాచారి, లక్ష్మీనారాయణ, సుబ్బరాయుడు, వెంకటరమణ, జీవీ ప్రసాదరావు, విజయ కుమారి, వెంకట రమణమ్మ, జ్యోతి ప్రియ, ప్రమీల రహేల్, గౌరీ పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలు

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజక వర్గం లోని ఆరు మండలాలకు సంబంధించిన క్రీడాకారులకు గత రెండు రోజుల నుంచి వాలీబాల్,త్రో బాల్, షటిల్ తో పాటు, నేడు అథ్లెటిక్ క్రీడా పోటీలను కూడా నిర్వహించడం జరిగింది. మాసాపేట జిల్లా ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివారెడ్డి మాట్లాడుతూ మా పాఠశాలలో రెండు రోజులుగా జరుగుతున్నటువంటి ఈ క్రీడా పోటీలను తిలకిస్తూ ఉంటే మనసు ఎంతో ఉత్సాహభరితంగా ఉన్నదని, క్రీడలలో గెలుపు ఓటములను సమానంగా తీసుకొని విద్యార్థులు మరింత ముందుకు కొనసాగాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమములో క్రీడా కోఆర్డినేటర్లు జగదీశ్వరయ్య, నరసరాజు, పలువురు వ్యాయామ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి గృహం పూర్తి చేయాలి

విశాలాంధ్ర-రాయచోటి: మండలానికి మంజూరైన ప్రతి గృహాన్ని సకాలంలో పూర్తి చేయాలని హౌసింగ్ ఈ ఈ వెంకట దాసు తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబేపల్లి మండలానికి 476 కొత్త గృహాలు మంజూరైనట్లు తెలియజేశారు. ప్రతి గృహం పూర్తి చేయాలని తెలియజేశారు. ఐహెచ్ఎల్ సోకు బిట్లు పై మాట్లాడారు పి ఎం వై అవార్డ్స్ సంబంధించి తెలిపారు. పూర్తి చేసిన ఇండ్లను ఫోటో తీసి అప్లోడ్ చేస్తే అవార్డ్స్ కి ఎంపిక చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ కోలా చంద్రశేఖర్, ఎంపీడీవో నరసింహులు, హౌసింగ్ ఏఈ శివ తదితరులు పాల్గొన్నారు.

కోర్టు కేసులో ఉన్న భూమిని దౌర్జన్యంగా చదునుచేసి పునాదివేశారు

అడ్డు చెప్పిన మాపై దౌర్జన్యం చేస్తున్నారు : మీడియా ముందు వాపోయిన రిటైర్డ్ ఉద్యోగి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా పరిధిలోని వీరబల్లి మండల కేంద్రంలో కోర్టులో కేసు నడుస్తున్న సర్వేనెంబర్ 253/21 లో గల భూమిని నూతి అప్పయ్య దౌర్జన్యంగా కబ్జా చేసి పునాది వేస్తున్నాడని రిటైర్డ్ ఉద్యోగి శ్రీనివాసులు గురువారం మీడియా ముందు వాపోయారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ వీరబల్లి మండల కేంద్రంలో మా తల్లిగారు నూతి సుబ్బమ్మ పేరుతో సర్వేనెంబర్ 253/21లో పట్టా నెంబర్ 774 లో గల సత్రాన్ని నూతి అప్పయ్య పగలగొట్టి దౌర్జన్యంగా గునాది వేస్తున్నాడని తెలియజేశారు. దౌర్జన్యంగా సత్రాన్ని పగలగొడుతున్న సమయంలో నా భార్య కుమారుడు వెళ్లి ఎందుకు మా సత్రాన్ని పగలగొడు తున్నారని అడుగగా 50 ఏళ్లకు క్రితం ఊరు విడిచి వెళ్ళిపోయారు మీకేం సంబంధం అంటూ నానా బూతులు తిట్టడం కాకుండా దౌర్జన్యం చేసి, బెదిరించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై వీరబల్లె రెవెన్యూ అధికారులతో పాటు పోలీసులను ఆశ్రయించామని చెప్పారు. రికార్డుల ప్రకారం ఆ స్థలం పాత పట్టా అని, మీరు కోర్టుకు వెళ్లి సమస్యను పరిష్కరిం చుకోండి అని చెప్పడంతో కోర్టులో కేసు వేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆ స్థలం విష యంపై సమ స్య కోర్టులో నడుస్తున్నా నూతి అప్పయ్య కోర్టు ఆదేశాలను కూడా లెక్కచేయకుండా దౌర్జన్యంగా ఆస్థలంలో ఉన్న సత్రాన్ని పగలగొట్టి పునాదులు కడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. కావున దౌర్జన్యంగా మా స్థలంలో వేస్తున్న పునాదులను ఆపి కబ్జాకు పాల్పడుతున్న నూతి అప్పయ్యపై కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని ఆయన వీరబల్లె మండల పోలీస్, రెవిన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

ప్రజాస్వామ్యం, రాజ్యాంగం అపహాస్యం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజాస్వామ్యాన్ని, చట్టాలను అపహాస్యం చేస్తూ పాలన సాగిస్తు న్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు విమర్శించారు. అన్నమయ్య జిల్లా కేంద్ర మైన రాయచోటి ఎన్జీవో హోంలో గురువారం సీపీఐ అధ్వర్యంలో రాష్ట్రంలో ప్రతి పక్ష పార్టీ లు, ప్రజా సంఘాల నేతల పట్ల, ప్రజా ఉద్యమాల పట్ల పోలీసుల అణిచివేత చర్యలను నిరసిస్తూ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు మాట్లా డుతూ జగన్ ప్రభుత్వం తమను ప్రశ్నించిన రాజకీయ పార్టీలపైనా, ప్రజాసంఘాల నాయ కులపైనా పోలీస్ యాక్ట్ పేరుతో నిర్బంధం కొనసాగిస్తోందని విమర్శించారు. కొందరు పోలీసు అధికారులు అధికార పార్టీ నాయకుల చేతుల్లో కీలుబొమ్మగా మారారని ఆరోపించారు. అన్ని శాఖల అధికారులు మనసు చంపుకొని విధులు నిర్వహిస్తు న్నారని, నాలుగేళ్ల ప్రజాకంటక పాలనకు టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టు పరాకాష్ఠ అని నర్సింహులు అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు, ఉద్యమాలు చేసే నాయకులపై పోలీసులతో దాడులు చేయిస్తున్నారన్నారు. జగన్ అరాచక పాలన వెనుక ప్రధాని మోదీ హోంమంత్రి అమిత్ షా ఉన్నారన్నారు. మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో ఎంపీ అవినా రెడ్డిని అరెస్ట్ చేసేందుకు వెళ్లిన సీబీఐ అధికారులకు ఎదురైన ఘటనలే ఇందుకు నిదర్శన మన్నారు. చంద్రబాబు తప్పు చేసి ఉంటే చట్టబద్ధంగా విచారించి అరెస్టు చేయాలన్నారు. చంద్ర బాబుపై పెట్టిన కేసులను బేషరతుగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాయలసీమలో ఉపా చట్టం కింద అరెస్ట్ అయిన ఉద్యమకారులను, దేశభక్తులను విడుదల చేయాలన్నారు. జగన్మో హన్ రెడ్డి శాంతియుతంగా నిరసనలు తెలియజేస్తుంటే. అప్రజాస్వామికంగా నిర్బంధం అమలు చేస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి బుద్ధి చెబుతారని అన్నారు. జగన్ ప్రభుత్వంపై పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, టిడిపి నాయకులు కొట్టే చలపతి, చిన్నపరెడ్డి, రెడ్డయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగమణి రెడ్డి, ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ నాయక్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సుమిత్రమ్మ, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సుదీర్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, బంజారా సంఘం నాయకులు శంకర్ నాయక్, ముస్లిం మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి షఫీర్, తదితరులు పాల్గొన్నారు.

22న మండల స్థాయిలో "జగనన్నకు చెబుదాం



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రజల సమస్యలకు మెరుగైన మరియు వేగవంతమైన పరిష్కారం కోసం మండల స్థాయిలో అన్ని శాఖల అధికారుల సమక్షంలో "జగనన్నకు చెబుదాం" కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని... ఇందులో భాగంగా ఈ నెల 22 న శుక్రవారం నిమ్మనపల్లి మండలంలో ఉదయం 10గంటలకు "జగనన్నకు చెబుదాం" కార్యక్రమం ఉంటుం దని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు అందరూ పాల్గొనాలని అధికారులందరికీ సూచించారు. తహసిల్దారులకు, ఎంపీడీవోలకు, మునిసిపల్ కమిషనర్లకు, మండల స్పెషల్ ఆఫీసర్లకు ఈ కార్యక్రమం గురించి తగు సూచనలు జారీ చేశామని కలెక్టరు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అంగన్వాడీ పోస్టుల భర్తీకి ప్రశాంతంగా ఇంటర్వ్యూలుపూర్తి



విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా లోని రాయచోటి డివిజన్ పరిధిలో లక్కిరెడ్డిపల్లి, పీలేరు, రాయచోటి మరియు వాల్మీకిపురం లోని(గుర్రంకొండ) ఐ.సి.డి.యస్. ప్రాజెక్ట పరిదిలో ఖాళీగా ఉన్న కార్యకర్తలు (3), సహాయకురాలు (8) మరియు మినీ అంగన్వాడీ కార్యకర్తలు (6) పోస్టుల భర్తీ కొరకు గురువారం ఇంటర్వ్యూలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ, సాధికారత అధికారిణి ధనలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అంగన్వాడీ పోస్టుల భర్తీ కొరకు ఇంటర్వ్యూలు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పూర్తి చేశామన్నారు. ఈ ఇంటర్వ్యూలలో రాయచోటి రెవిన్యూ డివిజన్ కార్యాలయం నందు సెలక్షన్ కమిటీ చైర్మెన్ రాయచోటి ఆర్డిఓ రంగస్వామి, జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ, సాధికారత అధికారిణి మరియు రాయచోటి డివిజన్ సెలక్షన్ కమిటీ కన్వీనర్ యం. ధనలక్ష్మి, ఆధ్వర్యములో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సదరు ఇంటర్వ్యూలకు కమిటీ మెంబర్స్ డాక్టర్ యన్. కొండయ్య, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి, పీలేరు, రాయచోటి మరియు వాల్మీకిపురం ఐ.సి.డి.యస్. ప్రాజెక్ట అధికారులు మరియు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాజరు కావడం జరిగినదన్నారు.

మండిపల్లికి బెయిల్ రావడం పట్ల ఆనందోత్సాహాలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: గత నెలలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంలో అంగళు, పుంగనూరు లలో జరిగిన అల్లర్ల కేసులో రాయచోటి నియజ వర్గ టీడీపీ నాయకులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి బెయిల్ రావడం పట్ల ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. బెయిల్ రావడం పట్ల గురువారం పట్టణంలోని మండిపల్లి భవన్ వద్ద టీడీపీ శ్రేణులు, అభిమానులు బాణసంచా కాల్చి, స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి అక్రమ కేసులు పెట్టినా తమ నాయకుడికి న్యాయస్థానంలో బెయిల్ లభించిందంటూ హర్షం వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన నిలబడి పోరాడే నాయకుడే మా మండిపల్లి రాముడన్న అని కొనియాడారు. ప్రజల నుండి రాంప్రసాద్ రెడ్డి కి రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకనే తమ నాయకుడు రాంప్రసాద్ రెడ్డి పై అక్రమ కేసులు బనాయించినా అయనకు న్యాయస్థానంలో బెయిల్ రావడం జరిగిందన్నారు. తమకు, తమ నాయకుడికి న్యాయస్థానం పై గౌరవం ఉందన్నారు. మేము దేవుడికి చేసిన పూజలు నేడు ఫలించాయన్నారు. తమ నాయకుడు రాంప్రసాద్ రెడ్డి అక్రమ కేసులకు భయపడడని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా ముందుండే నాయకుడు రాంప్రసాద్ రెడ్డి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాముడు వర్గీయులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మైనార్టీ నాయకులు, అభిమానులు, యువకులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా వి.వీరశేఖర్ ఎన్నిక

విశాలాంధ్ర-బద్వేల్ : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కడప జిల్లా 16వ మహాసభలు రెండు రోజులపాటు కడప నగరంలోని ఎస్టియు కార్యాలయం నందు నిర్వహించారు. ఈ జిల్లా మహాసభలలో జిల్లాలో వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలపై చర్చించి రాబోవు మూడు సంవత్సరాల కాలంలో భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకొని ముందుకు పోవాలని బద్వేల్ నియోజకవర్గం లో కూడా వ్యవసాయ కూలీలు దళితుల సమస్యలపై ఉద్యమిస్తామని నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ తెలిపారు.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో ప్రభుత్వం విఫలం

- చంద్రబాబునాయుడు పై అక్రమకేసులు నమోదు చేయడం
వైకాపా ప్రభుత్వ నియంత పోకడలకు నిదర్శనం

విశాలాంధ్ర - పీలేరు: పీలేరు నియోజకవర్గంలోని వాల్మీకిపురంలోని 13కుటుంబాల్ని నల్లారి తనూజా రెడ్డి.పరా మర్శించారు రాబోయేది టీడీపీ రాలిపోయేది వైసీపీ బాధిత కుటుంబా లనిపేర్కొన్నారు. అన్నమయ్యజిల్లా వాల్మీకిపురం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఎలాంటి కార్య క్రమాల్లో పాల్గొనక పోయినసంబంధంలేని వారిపైకేసులు నమోదుచేయడం, అమాయకుల జీవితాలతో ఆటలాడుతూ ఆనందం పొందడం అవివేకమని, తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సతీమణి నల్లారి తనూజా రెడ్డి వైకాపా నాయకులపై మండి పడ్డారు. ఆమె గురువారం వాల్మీకిపురం మండలం లోని అనవసర మైన అక్రమ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి కుటుంబాలకు వెళ్లి ధైర్యాన్ని కోల్పోవద్దని మేమున్నాం అంటూ భరోసా కల్పిస్తూ బాసటగా నిలిచారు. తనూజారెడ్డి రాకతో పూల బుక్కేలతో దుస్సాలు వాలతో ఘన స్వాగతం లభించింది అభిమానుల్లో ఉత్సాహం ఉరకలేసింది. రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు లేవు, పెట్టుబడులు లేవు, టీడీపీ ప్రవేశపెట్టిన సంక్షేమ. పథకాలులేవు, అభివృద్ధి లేదు వీటన్నింటికి కాలరాసి వ్యక్తిగత కక్షలతో కాలక్షేపం చేస్తూన్నారని, ప్రజలు నాలుగున్నర సంవత్సరాల నుండి నరకం అనుభ విస్తూ నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఉన్న నాలుగు గింజలు వండిపెట్టే వాడికంటే నలభై గింజలు ఉత్పత్తి చేసి భవిష్యత్తును ముందుకు నడిపించేవాడే నాయకుడని, పరిశ్రమలు, పెట్టుబడులు తెప్పించి అందరికీ బ్రతుకు తెరువు చూపించడంలో సమర్థుడు చంద్రబాబు నాయుడుని, అలాంటి నాయకుడిపై అక్రమకేసులు నమోదు చేసి జైలుకు పంపడం వైకాపా ప్రభుత్వ నియంత పోకడలకు నిదర్శనమని అన్నారు. మా కుటుంబాలపై అక్రమ కేసులు నమోదుచేసి కాన్పు అయ్యే మహిళలు ఉన్నా కనికరం లేకుండా వైసీపీనాయకులు పోలీసులను అడ్డం పెట్టుకొని అక్రమ కేసులు నమోదు చేయడం దుర్మార్గమని అన్నారు. నల్లారి కుటుంబానికి అన్నివిధాలుగా అండగా నిలబడి రాబోయే ఎన్నికల్లో గెలిపించు కొంటామని రాబోయేది టీడీపీ రాలిపోయేది వైసీపీ అన్నారు.

కూలీ దండు మహా ప్రదర్శనను జయప్రదం చేయండి

----- జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్ప -----

విశాలాంధ్ర- గుర్రంకొండ: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు రాష్ట్ర 22వ మహాసభలు బాపట్లలో ఈనెల 25 26 27 తేదీలలో సాగు భూములు సామాజిక న్యాయం ఉపాధి సాధన కోసం ఈనెల 25వ తేదీన జరిగే కూలి దండు మహాప్రదర్శనకు వేలాదిగా తరలిరావాలని నేడు గుర్రంకొండ మండలం బస్టాండ్ సమీపంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బి కే ఎం యు అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్ప మాట్లాడుతూ వ్యవసాయమే ప్రధాన వృత్తిగా ఉన్న మన రాష్ట్రంలో గ్రామీణ ప్రజల్లో అత్యధికులు వ్యవసాయ కూలీలుగా జీవిస్తున్నారు వీరిలో గిరిజనులు దళితులు మైనార్టీలు వెనకబడిన కులాలు తదితర పేదలు చెమటూర్చి కష్టించి పనిచేసే శ్రమ దేశ సంపదకు మూలం కరువు కోరల్లో కొట్టబెట్టాడుతూ తరతరాలుగా అలసివేతకు గురవుతూ అంటరానితరం లాంటి సాంఘిక పీడన న్యాయమైన కూలి రేట్లు కోసం దారి దోపిడీల నుండి విముక్తి కోసం మనిషిని మనిషిగా చూడాలని సాంఘిక న్యాయం కోసం 90 సంవత్సరాల క్రితం అమూర్లు పుచ్చలపల్లి సుందరయ్య గారి స్వగ్రామంలో వ్యవసాయ కూలీ సంఘం ఆవిర్భవించి నేడు తెలుగు నాట ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ విస్తరింపబడి జమీందారీ జగిర్దారి విధానాలకు భూస్వామ్య పెత్తందారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా న్యాయమైన కూలి రేట్ల సాధనకు భుక్తి కోసం సామాజిక గౌరవం కోసం దున్నేవాడికే భూమి అనే నినాదంతో భూస్వాములకు వ్యతిరేకంగా గ్రామీణ శ్రమజీవుల సమీకరించి వారిని చైతన్యపరిచి మహోద్యమాలను నిర్వహించిన విజయాలు సాధించి అన్ని రకాల ప్రభుత్వ బంజర భూములు మిగులు భూములు కోసం ప్రత్యక్ష పోరాటాలు నిర్వహించి లక్షలాది ఎకరాలను సాధించడం జరిగింది అన్నమయ్య జిల్లాలో భూస్వాముల రాజకీయనాయకుల చేతుల్లో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములు వ్యవసాయ కూలీలకు దళితులకు గిరిజనులకు పంపిణీ చేయాలని కోనేరు రంగారావు కమిటీ సిఫారసులు అమలు చేయాలని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కే అంజనప్ప నరేష్ నారాయణప్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురజాడ జయంతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురజాడ వెంకట అప్పారావు జయంతిని స్థానిక గాంధీనగర్ మున్సిపల్ హై స్కూల్ నందు రవీంద్ర నగర్ విద్యా నికేతన్, ఎయిడెడ్ స్కూల్ నందు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గురజాడ వెంకట అప్పారావు. 1910లో దేశమును ప్రేమించుమన్నా రాశాడు. ఎందుకు రాశాడు అన్న దానికి ఆనాటి స్వాతంత్ర పోరాటం, బెంగాల్ విభజన. తదితర అంశాలలో ప్రజలు చీలిపోయారు. కులం మతం లాంటివి. ముందుకొచ్చాయి. ప్రజలు. స్వాతంత్ర ఆశయ సిద్ధి కంటే మత విషయాలు. ప్రాముఖ్యత సంతరించుకున్నాయి. సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలంటే. మనిషి పునాదిగా ఉండాలి. అదే ఆయన దృష్టిలో. దేశమంటే మట్టి కాదోయ్. దేశమంటే మనుషులోయ్ అన్నాడు. వట్టి మాటలు కట్టిపెట్టి మానవులు శ్రమ ద్వారా ఉత్పత్తి పెంచాలన్నాడు. అటువంటప్పుడే. మనిషికి తిండి కండ ఉంటుందన్నాడు. ఆ క్రమంలో ప్రపంచ విజ్ఞానాన్ని పొందాలన్నాడు. కుల మతాల సంఘర్షణలో దేశం చాలా కోల్పోయింది. అందుకే అన్నదమ్ముల వలెను జాతులు, మతములన్నియు మెలగవలెనోయ్ అన్న గురజాడ బాటను మించిన దేశభక్తి. మరియు ఒకటి కానురాదని జనవిజ్ఞాన వేదిక రెండు తెలుగు రాష్ట్రాలలోనూ స్కూలు పిల్లలు, ప్రజల మధ్య కార్యక్రమాలు నిర్వహించుకుంటుంది. ఆ క్రమంలోనే కడప గాంధీ నగర్ మున్సిపల్ హై స్కూల్ హెచ్ఎం సత్య సుజాత, ఇంగ్లీష్ టీచర్ రూత్ ఆరోగ్య మేరీ, తెలుగు టీచర్లు శోభారాణి, శశిరేఖ, కిరణ్ కుమార్ అట్లే, విద్యానికేతన్ స్కూల్ నుండి జేవీవీ రాష్ట్ర కోశాధికారి బి రాజశేఖర్ రాహుల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఏఐటీయూసీ కార్యాలయంలో ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సమావేశం

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట ఏఐటియుసి కార్యాలయంలో గురువారం ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ సమావేశము నిర్వహించినట్లు భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు, రాజంపేట ఏఐటీయూసీ పట్టణ సెక్రటరీ ఇ.సికిందర్ తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా అన్నమయ్య జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు తుమ్మల రాధాకృష్ణయ్య, జిల్లా ఎఐటియుసి ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఎమ్మెస్ రాయుడు, జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం ఇంచార్జ్ గాలి చంద్ర, హాజరై న వారు మాట్లాడుతూ 2023 సెప్టెంబరు 24వ తేదీ ఆదివారం రాయచోటి ఎన్జీవో హెూం నందు ఉదయం 10 గంటలకు ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం జరుగుతుం దన్నారు. ఈ సమావేశం కు భవన నిర్మాణ కార్మిక సంఘం రాజంపేట, కోడూరు భవన నిర్మాణ కార్మిక సంఘ సభ్యులు అందరూ సమావేశం కు హాజరు కావలసిందిగా కోరారు. భారతదేశవ్యాప్తంగా ఏఐటీయూసీ నాయకత్వాన 1975 సంవత్సరంలో భవన నిర్మాణ కార్మికులను ఐక్యం చేస్తూ ఆల్ ఇండియా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అప్పటినుండి అనేక సుదీర్ఘ పోరాటాల ద్వారా కేంద్ర ప్రభుత్వం 1996 సంవత్సరంలో నిర్మాణరంగ కార్మికులకు సంక్షేమ చట్టం తీసుకువచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్లో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి 13 రకాల సౌకర్యాలను కార్మికులకు కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత సంక్షేమ బోర్డు కు వచ్చిన వాటా ప్రకారం బోర్డులో దాదాపు 22 వేల కోట్ల డబ్బులు జమ చేయడం జరిగిందని, నేడు వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసి డబ్బులు అన్నింటిని వైయస్సార్ బీమాకు, నవరత్నాలకు, దారి మళ్ళించి బోర్డులోని నిధులను ఖాళీ చేశారన్నారు. కార్మికులకు ఇస్తున్న అన్ని రకాల సౌకర్యాలను నిలుపుదల చేశారని, కొత్తగా గుర్తింపు కార్డులు, రెన్యువల్స్, రిజిస్ట్రేషన్లు, అన్నిటిని ఆపారన్నారు. వైయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నూతన ఇసుకపాలసీ అంటూ ఇసుక లేకుండా కొరత సృష్టించి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేకుండా చేశారన్నారు. రెండు దపాలుగా కరోనా కష్టకాలంలో భవన నిర్మాణ కార్మికులు నరకయాతన అనుభవించారని, ఉపాధి లేక, పూట గడవక అప్పుల పాలై ఆత్మహత్యలకు గురయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు టైల్స్ వర్కర్స్ యూనియన్ జమాల్ బాషా, ఏఐటీయూసీ నాయకులు నాగేశ్వరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

శాసనసభలో కొందరి సభ్యుల ప్రవర్తన సభ్య సమాజం తలదించుకునేలా ఉంది

----- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్ -----

విశాలాంధ్ర-పీలేరు: గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శాసనసభలో అధికార ప్రతిపక్ష పార్టీల సభ్యుల యొక్క తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్ అన్నారు. ఎందరో మహానుభావులు స్వతంత్ర సమరయోధులు ప్రాతినిధ్యం వహించిన అలాంటి శాసనసభలో నేడు డబ్బులతో ఓట్లు కొనుక్కున్న నాయకులు ప్రజా సమస్యల, ప్రజా ప్రయోజనాలు, రాష్ట్ర అభివృద్ధినీ పక్కనపెట్టి వారి యొక్క వ్యక్తిగత నాయకుల భజనలు చేసుకు ంటూ వీధి రౌడీల్లా తొడలు కొట్టుకుంటూ మీసాలు మెలేస్తూ ఒకరి పైన ఒకరు దుర్భాసలాడుకుంటూ వారు చేసిన రగడ ప్రజలంతా గమనిస్తున్నారన్నారు మేధావుల సైతం మనం ఇలాంటి వాళ్ళను ఎన్నుకున్నది అని అసహ్యించుకుంటున్నారన్నారు రాబోయే ఎన్నికల్లో ఇలాంటి వారిని శాసనసభ గేటు కూడా తాకనీయకుండా ప్రజలు గుణపాఠం చెబితే తప్ప వారికి బుద్ధి రాదు అన్నారు. ఆంధ్రప్ర దేశ్లో అనేక సమస్యలతో ప్రజలు, విద్యార్థులు, యువత, ఉద్యోగ ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు, వారి సమస్యలపై నిరంతరం రోడ్లపై కొచ్చి నిరసనలు తెలుపుతున్న వారి సమస్య లపై ఏనాడూ అసెంబ్లీలో ఇంత మాత్రం చర్చ జరగలేదన్నారు స్పీకర్ సైతం ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా ఆ స్థానానికి గౌరవం తెచ్చేలా ఉండాలని వారన్నారు.

చంద్రబాబుపై అక్రమ కేసు నమోదు చేసిన పోలీసు అధికారులపై క్రిమినల్ కేసునమోదు చేయాలి

భారత రాష్ట్రపతి, సుప్రీంకోర్టు సిజె, ప్రధానమంత్రి గవర్నర్ హైకోర్టు సీజే డిజిపిలకుఫిర్యాదు చేసిన టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ

విశాలాంధ్ర- కమలాపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించిన సంబధిత పోలీసు అధికారుల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి తెలుగు నాడు ప్రజాసేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ డిమాండ్ చేశారు. నియోజకవర్గ కేంద్రమైన కమలాపురం లో గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు నాయుడు పై సిఐడి పోలీస్ అధికారులు వివక్ష ధోరణితో వ్యవహరించారన్నారు . రాష్ట్ర ప్రభుత్వ పాలకుల నుంచి ఎంతటి ఒత్తిడిలు ఉన్నప్పటికీ నియమ నిబంధనలను తుంగలోకి తొక్కి ఆయన అరెస్టు పట్ల వ్యవహరించిన తీరు చాలా శోచనీయమన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వ్యవహారంలో రెండు సంవత్సరాల సుదీర్ఘ విచారణ జరిపిన సిఐడి ఉన్నఫలంగా రాత్రికి రాత్రి విజయవాడ నుంచి నంద్యాలకు వచ్చి చంద్రబాబు నాయుడుకు నోటీసు ఇచ్చి సిఐడి అదుపులోకి తీసుకోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రతిరోజు ఉన్నారని అక్కడ నోటీసు ఇవ్వకుండా విజయవాడ నుంచి సిఐడి అధికారులు నంద్యాలకు వచ్చిన చంద్రబాబుకు అంత హడావుడిగా నోటీసు ఇచ్చి అరెస్టు చేయాల్సిన అవసరం ఏమి వచ్చిందని ఆయన ప్రశ్నించారు . సివిల్ సర్వెంట్లుగా ఎన్నికైన అధికారులు నిష్పక్షపాత ధోరణితో తమ విధులు నిర్వహించాలి గాని తమ ప్రాబల్యం కోసం పాలకుల మెప్పు పొందడం కోసం ఇలా దుశ్చర్యలకు పాల్పడడం చాలా హేయకరమైన విషయమన్నారు. రాత్రి సమయంలో ఆయనను నిద్రపోనివ్వకుండా పోలీసు అధికారులు చుట్టుముట్టి మానసిక వేధింపులకు గురిచేసి రిమాండ్ కు తరలించడం వెనుక భారి కుట్ర దాగి ఉందన్న అనుమానం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో పాటు రాష్ట్ర ప్రజల మనసులందరిలో నిలిచిపోయిందన్నారు. రెండు సంవత్సరాల సుదీర్ఘ విచారణలో చంద్రబాబు నాయుడుకు నోటీసు ఎందుకు ఇవ్వలేకపోయారని ఆయన దయబట్టారు. వైసీపీ పార్టీలోని అధినాయకుల కంటే సిఐడి లోని కొందరు స్వార్థపూరిత అధికారులు చంద్రబాబు అరెస్ట్ పట్ల అత్యంత మక్కువ చూపినట్లు చంద్రబాబు అరెస్టు జరిగిన తీరును బట్టి అర్థమవుతోందన్నారు. ఈ మేరకు చంద్రబాబునాయుడు పై అక్రమ కేసులు బనా యించిన సంబంధిత పోలీసు అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత రాష్ట్రపతికి ప్రధానమంత్రికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి రాష్ట్ర గవర్నర్ కి రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి రాష్ట్ర పోలీస్ శాఖ డీజీపీకి ఫిర్యాదు చేస్తున్నామన్నారు. ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మీడియా సమావేశంలో సాయినాథ్ శర్మ వియన్ పల్లె మండల నాయకులు భార్గవరెడ్డి లక్ష్మిరెడ్డి దివాకర్ రెడ్డి నరేష్ రెడ్డి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ సవరణ 42 ఉల్లంఘన నేరం: సీపీఐ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ సవరణ 42 ఉల్లంఘనకు పాల్పడటం నేరమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య, ఏరియా కార్యదర్శి పి.సుబ్బ రాయుడులు పేర్కొన్నారు. గురువారం స్థానిక పెన్నానగర్లోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రధాని మోడి నూతన పార్లమెంట్ భవన్లో జరిగిన సెషన్స్లో సభ్యులకు ఇచ్చిన రాజ్యాంగ ప్రతుల్లో సెక్యులర్, సోషలిస్ట్ అనే పదాలను తీసేసి ఇవ్వడం చూస్తుంటే పార్లమెంట్ను నిర్వీర్యం చేయడమేనన్నారు. ప్రజల్లో డివిజన్ తెచ్చి మతపరంగా ఓట్లు దండుకోవడానికి బీజేపీ చేస్తున్న కుట్రను బహిర్గతం చేస్తోందన్నారు. 1976 అమైన్మెంట్ 42ప్రకారం సెక్యులర్, సోషలిస్ట్ దేశంగా పీఠికలో పొందుపరిచారని, ఫ్రీడమ్ ఆఫ్ రిలీజియన్ అనేది, ఆ దేశిక సూత్రాలనేని రాజ్యాంగంలోనే ఉన్నాయని, కొన్ని సోషలిస్ట్ ప్రిన్సిపల్స్, నెహ్రూయన్ ప్రిన్సిపుల్స్, గాంధేయన్ ప్రిన్సిపల్స్ ఉన్నాయి అన్నారు. దేశంలోని ప్రజల మధ్యన ఆర్థిక అంతరాలు ఉండోద్దని దేశంలోని వనరుల సృష్టి వాటి నుంచి వచ్చే సంపద ప్రజలందరికి సమంగా పంచాలని, అప్పుడు సంపద కొందరి వ్యక్తుల వద్దే కేంద్రీకృతం కాకుండా అరికట్టడానికి సోషలిస్ట్ ప్రిన్సిపుల్స్ ఏర్పరచుకున్నాము, పాత ప్రతులు, కొత్త ప్రతులంటూ వివాదం సృష్టిస్తున్నది బీజేపీ ప్రభుత్వమే అన్నారు. ప్రతిపక్షాలను గానీ, న్యాయ నిపులను గాని సంప్రదించకుండా ఎలా సభను, దేశ ప్రజలను అవమానిస్తున్నారని ప్రశ్నించారు. అలాగే ఇండియా అనే పదంపై కూడ వివాదం చేస్తున్నారని అన్నారు. పదాల గొడవ చాలించి ప్రజా పాలనపై దృష్టి పెట్టాలని లేనిపక్షంలో సీపీఐ జాతీయ సమితి ఒక్క ప్రక్క న్యాయపోరాటం, మరో ప్రక్క ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని, తక్షణం దేశ ప్రజలకు ప్రధాని మోడి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ సహాయకార్యదర్శి షరీఫ్, సమితి సభ్యులు ప్రమీళ, రవిచంద్ర, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ల సందర్శనకు వైసీపీ ప్రభుత్వం సిద్ధమా?



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: నేరస్తులు పాలిస్తున్న ఒకే ఒక రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ అని రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ఆర్ రమేష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నాడు రాయచోటి నియోజకవర్గం ఇంఛార్జి ఆర్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఐ టి డి పి నాయకులు సభ్యులు మరియు బీసీ నాయకులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు యీ నిరాహార దీక్ష కార్యక్రమంలో రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రపంచానికి రథసారథులైన యువత జీవితాలను వైసీపీ ప్రభుత్వం బుగ్గిపాలు చేస్తోందన్నారు. ప్రతిభ ఉన్న యువత బతుకులను ఛిద్రం చేస్తున్నారని చెప్పారు. యువతకు బంగారు భవిష్యత్తును ఇవ్వాల్సిందిపోయి వారి అభివృద్ధికి నిరోధకులుగా మారారు. స్కిల్ డెవలప్ మెంట్ ద్వారా యువతకు అండగా నిలవాల్సింది పోయి గుదిబండగా మారారని చెప్పారు. సీఎం జగన్ అండగా ఉండాల్సందిపోయి వారి జీవితాలను సర్వనాశనం చేశారు అని చెప్పారు. మేధావులు, పారిశ్రామిక వేత్తలను కూడా ఈ ప్రభుత్వం తప్పుదారి పట్టించిందని చంద్రబాబును అక్రమ కేసుల్లో అరెస్టు చేయడం కరెక్టు కాదు. స్కిల్ డెవలప్ మెంట్ లో అవినీతి జరిగిందని పదే పదే ప్రభుత్వం అసత్యపు ప్రచారం చేస్తోందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కు నిధులు విడుదల కావడం అబద్ధమా? ఎక్సలెంట్ సెంటర్స్, ట్రైనింగ్ సెంటర్స్ 42 ఉండటం అబద్ధమా? అని సూటిగా ప్రశ్నించారు. ఈ సెంటర్స్ ని విజిట్ చేస్తామంటే ఎందుకు అడ్డుకుంటున్నారు. మీకు దమ్ము, ధైర్యం ఉంటే మీడియాతో సెంటర్స్ కు వచ్చేందుకు సిద్ధమా? ఈ సెంటర్లలో పరికరాలు ఉన్నాయా లేదా అని చూడటానికి వెళ్లేవారిని ఎందుకు ఈ ప్రభుత్వం అడ్డుకుంటోంది. ట్రైనింగే జరగనట్లు మాట్లాడుతోందన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు నిర్వహించే యూనివర్శిటీ, కాలేజీలను బెదిరిస్తున్నారు. ఎమ్మెల్యే, మంత్రులు ఈ సెంటర్లు సందర్శించ డానికి సిద్ధమా?. మీకు ఆ దమ్ముందా? 42 సెంటర్ లకు సాఫ్ట్ వేర్, హార్ట్ వేర్ పరికరాలు అందాయని కమిషనర్ శ్రీకాంత్ స్వయంగా సర్టిఫికెట్లు ఇచ్చారు. నేడు పరికరాలు, డిజైన్ టెక్ ఎక్కడా ఏమీ లేవని మాట్లాడుతున్నారు. అప్పుడు మానటరింగ్ కమిటీలో ఉన్న అధికారులందరూ మీ ప్రభుత్వంలోనే ఉన్నారు. వారిని ఎందుకు ప్రశ్నించడంలేదు? స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు పెట్టిన కీలక అధికారులు జగన్ ప్రభుత్వంలోనే ఉన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక డిజైన్ టెక్ని, స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లను ప్రశంసల వర్షం కురిపించారు. అన్నారు. సీఐడీ చీఫ్, సీనియర్ ఆఫీసర్ సంజయ్ చిలక పలుకులు మానాలి. ఆయన పొన్నవోలు సుధాకర్ రెడ్డి అసిస్టెంటా? అనే అనుమానం కలుగుతోంది. అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాషా రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి నులివీడు శివారెడ్డి ఐ టి డి పి రాయచోటి అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు